# ప్రవర్తనా నియమావళి (కోడ్ ఆఫ్ కండక్ట్)

2026



Aptar

# విషయ సూచిక (కంటెంట్స్ టేబుల్)


**పరిచయం**

CEO సందేశం 04

ఆప్టార్ ప్రధాన విలువలు 05

పరిచయం 06

**విషయాలు**

పనిలో నైతిక ప్రవర్తన 08

అవినీతి 10

కానుకలు మరియు ఆతిథ్య మార్గదర్శకాలు 12

ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి భాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) 14

గోప్యత 16

డేటా ప్రైవసీ (సమాచార గోప్యత) 18

మానవ హక్కులు మరియు సుస్థిరత 20

ఆర్థిక ఆంక్షలు 22

అవిశ్వాసం 24

పన్నులు మరియు రిపోర్టింగ్ 26

ఇన్‌సైడర్ ట్రేడింగ్ 28

సమస్యను ఎలా నివేదించాలి 30

సవరణ, మార్పు మరియు రద్దు 32

కాంప్లియెన్స్ సర్టిఫికెట్ 33

# CEO సందేశం

ఆప్టార్ వద్ద, మనం నిజాయితీగా, విలువలతో, చట్టబద్ధంగా, మా ప్రధాన విలువలకు కట్టుబడి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామని తెలుపుటకు గర్విస్తున్నాము.

మనం సమగ్రత విషయంలో ఎన్నడూ రాజీపడము, నేడూ అలాగే భవిష్యత్తులోనూ మన వృద్ధిని కొనసాగించడానికి, విజయాలు సాధించడానికి మనం అత్యున్నత ప్రమాణాలలో కూడిన విలువలను పాటిస్తూ నిబంధనలకు కట్టుబడి ఉండడం చాలా కీలకమని విశ్వసిస్తున్నాము.

ఈ ప్రవర్తనా నియమావళి మన ప్రవర్తనలకు మార్గనిర్దేశం చేయడంలో, సమిష్టిగా సరైన వ్యాపార నిర్ణయాలు తీసుకోవడంలో మనకు దిక్సూచిగా ఉపయోగపడుతుంది. మనం మన ప్రధాన విలువలకు కట్టుబడి ఉండడం కోసం సదా అనుసరించాల్సిన సాధారణ భాషను, నియమావళిని ఇది మనకు అందిస్తుంది.

అత్యున్నత విలువలతో కూడిన ప్రమాణాలను నిర్దేశించడం వల్ల మన తోటి ఉద్యోగులు, వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు, ఇతర వాటాదారుల మధ్య నమ్మకం బలపడుతుందని విశ్వసిస్తున్నాము.

మన హోదా ఏదైనా, మనం ఏ స్థాయిలో పనిచేస్తున్నా ఈ ప్రవర్తనా నియమావళి ఎలాంటి మినహాయింపు లేకుండా కంపెనీలో అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న మనందరికీ వర్తిస్తుంది.

మన వ్యాపార సమగ్రతను కాపాడటానికి మీరంతా  మన ప్రవర్తనా నియమావళి విధి విధానాలకు పూర్తిగా కట్టుబడి ఉంటారని మేము ఆశిస్తున్నాము.



*Stephan B. Tanda*

స్టీఫన్ బి. టాండా
అధినేత + ముఖ్య కార్యనిర్వాహక అధికారి



# ప్రధాన విలువలు

వ్యక్తుల హోదాతో సంబంధం లేకుండా వారి స్వీయ-విలువను మేము విశ్వసిస్తాము.

ఎలాంటి కపటం లేని, నిజాయితీ గల, అభిప్రాయం ఆధారితమైన సంబంధాల కోసం మేము ప్రయత్నిస్తాము.

మేము అన్ని స్థాయిలలో సమిష్టి కృషిని, సహకారాన్ని ప్రోత్సహిస్తాము.

వారి సామర్థ్యాలను పెంపొందించుకుని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా మేము సిబ్బందిని ప్రోత్సహిస్తుంటాము.

మేము వాటాదారులందరితో బాధ్యతాయుతమైన, దీర్ఘకాలికమైన, పరస్పర ప్రయోజనాల ఆధారితమైన వ్యాపార సంబంధాలను కలిగి ఉంటాము.

# పరిచయం

ఆప్టార్ ఎలాంటి మినహాయింపులు లేకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న వర్తించే చట్టాలన్నింటికీ లోబడి పనిచేస్తుంది. సదా ఖచ్చితంగా పాటించాల్సిన అలాంటి చట్టాలన్నింటి నుంచి రూపొందించిన నియమాలను ఈ ప్రవర్తనా నియమావళి సంగ్రహం చేస్తుంది అలాగే వివరిస్తుంది.

ప్రతీ స్థాయిలోని గల మొత్తం సిబ్బంది, డైరెక్టర్లు ఈ ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని ఆప్టార్ ఆశిస్తుంది. మా కంపెనీ తరపున విధులు నిర్వర్తించే సరఫరాదారులు, పంపిణీదారులు, కన్సల్టెంట్స్ ఈ ప్రవర్తనా నియమావళిని, అలాగే వర్తించే చట్టాల్నింటినీ ఖచ్చితంగా పాటించాలని ఆప్టార్ ఆశిస్తుంది. ఈ విధి విధానాలను పాటించడంలో విఫలమైతే దానిని కంపెనీ చాలా తీవ్రమైన విషయంగా పరిగణిస్తుంది.

ఈ ప్రవర్తనా నియమావళికి సంబంధించిన బాధ్యతల గురించిన ప్రశ్నలు లేదా ఇబ్బందులను కాంప్లియెన్స్ బృందానికి సూచించాలి.


**ఐరీన్ హడ్సన్**
ఇవిపి, ప్రధాన న్యాయ అధికారి మరియు కార్పొరేట్ సెక్రటరీ

ఇమెయిల్
compliance.officer@aptar.com

చిరునామా
AptarGroup, Inc.
265 ఎక్స్చేంజ్ డ్రైవ్, సూట్ 301 క్రిస్టల్ లేక్,
ఇల్లినాయిస్ 60014 యు.ఎస్.ఎ.

ఫోన్
+1 815 479 5604


ఈ ప్రవర్తనా నియమావళి చివరన పేర్కొన్న విధంగా మీరు ఆప్టార్ ప్రొఫెషనల్ అలర్ట్ సిస్టమ్, ఎథిక్స్ పాయింట్స్, http://aptar.ethicspoint.com, ద్వారా కూడా మీ ఇబ్బందులను నివేదించవచ్చు

ఈ పత్రం ప్రతి సంవత్సరం ఒక ధృవీకరణ ప్రక్రియ ద్వారా ధృవీకరించబడుతుంది.



# విధి నిర్వహణలో విలువలతో కూడిన ప్రవర్తన

**ఎలాంటి తప్పుడు వివక్ష లేకుండా, వైవిధ్యం, సమగ్రతను ప్రోత్సహిస్తూ, కంపెనీలో ఉద్యోగులంతా సురక్షిత భావనతో పనిచేసేలా చర్యలు చేపట్టడానికి ఆప్టార్ కట్టుబడి ఉంది**

అందపు ఉద్యోగులు, అధికారులు, డైరెక్టర్లు ఇక్కడ పేర్కొనబడిన కంపెనీ ఆస్తులను పరిరక్షించాలి అలాగే వాటిని దొంగిలించడం, నిర్లక్ష్యం చేయడం, వృధా చేయడం కంపెనీ లాభదాయకతపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి, వాటిని సమర్థంగా ఉపయోగించుకోవాలి.

సహోద్యోగులుగా మనమంతా పరస్పరం నిజాయితీగా, మంచి నమ్మకంతో ఉండాలి, అలాగే ఆప్టార్ వినియోగదారులు, సరఫరాదారులు, పోటీదారుల పట్ల కూడా అదేవిధంగా వ్యవహరించాలి.

మోసగించడం, విషయాలను దాచడం, ముఖ్యమైన సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, భౌతిక వాస్తవాలను తప్పుగా చూపించడం లేదా మరేవైనా ఇతర అన్యాయమైన పద్ధతులను అనుసరించడం ద్వారా ఎవరి నుండీ అన్యాయంగా ప్రయోజనం పొందకూడదు.

వైవిధ్యం, సమగ్రత, సమాన అవకాశాలు ఆప్టార్ ప్రాథమిక నిబద్ధతలు. అందువల్ల, జాతీయత, చర్మ రంగు, స్వదేశం, లింగం, లైంగిక ధోరణి, వైవాహిక స్థితి, వయస్సు, మతం, వైకల్యం, వృద్ధాప్య స్థితి, రాజకీయాలు, భాష లేదా యూనియన్ భాగస్వామ్యం లేదా కార్యకలాపాల ద్వారా ఎటువంటి వివక్ష అనుమతించబడదు.

వేధింపులు, దుర్వినియోగం, అగౌరవం లేదా ఇతర ప్రొఫెషనల్‌గా లేని ప్రవర్తన వంటివి లేని పని వాతావరణాన్ని అన్ని స్థాయిల్లో కొనసాగించడం మన బాధ్యత. ఏ ఉద్యోగి అయినా, మౌఖికంగా లేదా శారీరకంగా, ఏ రూపంలోనైనా లైంగిక వేధింపులకు పాల్పడుటను మేము సహించము.

### ఇబ్బందులు ఏమిటి?

- చట్టపరమైన ఇబ్బందులు
- ప్రతిష్టపరమైన ఇబ్బందులు
- వ్యక్తిగత క్రమశిక్షణా చర్యలు

### మీరు చేయాల్సినవి

- జాతి, చర్మ రంగు, జాతీయత, లింగం, లైంగిక ధోరణి, వైవాహిక స్థితి, వయస్సు, మతం, వైకల్యం, వృద్ధాప్య స్థితి, రాజకీయాలు, భాష లేదా యూనియన్ భాగస్వామ్యం లేదా కార్యకలాపాల ఆధారంగా ఎలాంటి వివక్ష చూపకుండా అందరితో నిజాయితీగా, సమభావంతో వ్యవహరించాలి

### మీరు చేయకూడనివి

- మౌఖికంగా లేదా శారీరకంగా నిందించేలా లేదా అవమానించేలా ప్రవర్తించడం
- ఏ రూపంలోనైనా వేధింపులు లేదా బెదిరింపులకు గురిచేయడం
- లైంగిక వేధింపులుగా పరిగణించే ఏదైనా ప్రవర్తనను అనుసరించడం



## ఎలా స్పందించాలి?

మీ సహోద్యోగుల్లో ఒకరు మీ ముందు లైంగికంగా అసభ్యకరమైన జోకులు వేస్తున్నారు. ఇది మీకు చాలా అసౌకర్యంగా ఉంది కానీ మీరు భయపడుతున్నారు అలాగే అలాంటి సందర్భంలో ఎలా స్పందించాలో మీకు తెలియదు. అలాంటప్పుడు మీరు ఏమి చేయాలి?

మీ సహోద్యోగి వారి ప్రవర్తన అనుచితంగా ఉందని అర్థం చేసుకోకపోతే, మీరు మీ స్థానిక హెచ్‌ఆర్‌కి సమస్యను నివేదించాలి లేదా మీ మేనేజర్‌తో మాట్లాడాలి. సమస్యను నేరుగా వారికి నివేదించడానికి మీరు ఇష్టపడకపోతే, మీరు కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించవచ్చు లేదా సమస్యను నివేదించడానికి ఆప్టార్ ప్రొఫెషనల్ అలర్ట్ సిస్టమ్, ఎథికల్‌పాయింట్‌ని ఉపయోగించవచ్చు సమస్యను ఎలా నివేదించి అనే అధ్యాయాన్ని చూడండి): http://aptar.ethicspoint.com.

సహోద్యోగుల బృందం మరో సహోద్యోగిని వారి లైంగిక ధోరణి కారణంగా ఎగతాళి చేస్తున్నట్లు మీరు గమనించారు.  జోకులు వేస్తున్నప్పటికీ వారంతా కలిసే ఉన్నట్లు మీకు అనిపించినా కూడా, మీకు అది ఆమోదయోగ్యంగా అనిపించడం లేదు. అలాంటి సందర్భంలో మీరు ఏమి చేయాలి?

మీ సహోద్యోగులు వారి ప్రవర్తన అనుచితంగా ఉందని అర్థం చేసుకోలేకపోతే, మీరు సమస్యను మీ స్థానిక హెచ్‌ఆర్‌కి నివేదించాలి లేదా సమస్య గురించి మీ మేనేజర్‌తో మాట్లాడాలి. సమస్యను నేరుగా వారికి నివేదించడానికి మీరు ఇష్టపడకపోతే, మీరు కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించవచ్చు లేదా ఆప్టార్ ప్రొఫెషనల్ అలర్ట్ సిస్టమ్, ఎథిక్స్ పాయింట్‌ను ఉపయోగించవచ్చు, http://aptar.ethicspoint.com.

# లంచం

**ఆప్టార్‌లో, వ్యాపారం నైతికంగా నిర్వహించుటను మేము నమ్ముతాము. అందువల్ల అన్ని అవినీతి చర్యలు నిషేధించబడ్డాయి. ఆప్టార్ ఉన్న అన్ని దేశాల్లో లంచం, ఏవిధమైన అవినీతి చర్యలను మేము సహించము.**

## లంచం అంటే ఏమిటి?

అక్రమంగా ప్రయోజనం కలిగించడం కోసం లేదా ఒకరి నిర్ణయాన్ని ప్రభావితం చేయడం కోసం డబ్బు లేదా విలువైనది ఏదైనా ఆశచూపడం, ఇస్తామని వాగ్దానం చేయడం లేదా ఇవ్వడం లంచం అవుతుంది. ఇందులో లంచం అడగడం లేదా స్వీకరించడం రెండూ భాగంగా ఉంటాయి.

లంచం డబ్బు రూపంలో ఇవ్వవచ్చు అలాగే విరాళాలు, కానుకలు లేదా ఆతిథ్యం, ఉపాధి లేదా ఒక సేవ కోసం వాగ్దానం రూపంలో కూడా ఇవ్వవచ్చు. లంచం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇవ్వవచ్చు, ఉదాహరణకు థర్డ్ పార్టీలను మధ్యవర్తులుగా ఉపయోగించడం. ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో కూడా లంచాలు ఇవ్వడం ఉంది. చెల్లింపులను సులభతరం చేయుటను కూడా లంచంగా పరిగణిస్తారు: ఇవి లంచం ఇచ్చేవారు సాధారణంగా వీసా, అనుమతి లేదా లైసెన్స్ పొందడం, కస్టమ్ క్లియరెన్స్ మొదలైనవి పొందడం కోసం ఈ సేవను సులభతరం చేయడానికి ప్రభుత్వ అధికారులకు చేసే చిన్నపాటి అనధికారిక చెల్లింపులు.

## దీని వల్ల కలిగే ఇబ్బందులు ఏమిటి?

అవినీతి నిరోధక చట్టాల (యుఎస్ విదేశీ అవినీతి పద్ధతుల చట్టం (FCPA), యూకే అవినీతి చట్టం, ఫ్రెంచ్ సాపిన్ II చట్టం, వంటి అంతర్జాతీయ పరిధి గల చట్టాలు అలాగే ఇతర స్థానిక చట్టాలు) ఉల్లంఘనలకు తీవ్రమైన సివిల్, క్రిమినల్ శిక్షలు ఉంటాయి, వీటి ప్రకారం ఆప్టార్, దాని ఉద్యోగులు, థర్డ్ పార్టీలు భారీ జరిమానాలు, జైలు శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అదనంగా, కంపెనీ సైతం తమ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టవచ్చు.

### మీరు చేయాల్సినవి

- మీరు ఇలాంటి అనైతిక పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించాలి
- విదేశీ ప్రభుత్వ అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి
- అన్ని చెల్లింపులు, లావాదేవీలు సరిగ్గా అధికారికంగా జరిగేలా చూసుకోవాలి, అలాగే వాటిని కంపెనీ పుస్తకాల్లో ఖచ్చితంగా నమోదు చేయాలి
- థర్డ్ పార్టీలు అంటే, ముఖ్యంగా మధ్యవర్తులు, సర్వీస్ ప్రొవైడర్‌లతో చేసుకునే వ్రాతపూర్వక ఒప్పందాల్లో ఎథిక్స్, కాంప్లియెన్స్ నిబంధనలను అనుసంధానించడంలో న్యాయ విభాగం సలహాను కోరండి
- కానుకలు లేదా అనుమానాస్పద అభ్యర్థనను అందుకునే సమయంలో ఎల్లప్పుడూ మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి, సందేహం వస్తే కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించండి
- ఏదైనా అవినీతి అభ్యర్థనను గుర్తిస్తే దాని గురించి సదా కాంప్లియెన్స్ అధికారికి నివేదించాలి

### మీరు చేయకూడనివి

- వ్యాపార సంబంధాన్ని ప్రభావితం చేసే కానుకలు లేదా ఆతిథ్యాన్ని స్వీకరించడం
- అక్రమ ప్రయోజనం కలిగించడం కోసం విలువైనది ఏదైనా స్వీకరించడం లేదా అభ్యర్థించడం
- ఒకరి నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికి లేదా అక్రమంగా సహాయాన్ని పొందడానికి విలువైనది ఏదైనా ఆశజూపడం, వాగ్దానం చేయడం లేదా ఇవ్వడం
- నగదు రూపంలో చెల్లింపులు చేయడం లేదా స్వీకరించడం




## ఎలా స్పందించాలి?

మీ వినియోగదారుల్లో ఒకరు మిమ్మల్ని వేసవిలో విడిది కోసం ఒక రిసార్ట్‌లో బసను అందించి సరఫరాదారు ప్లాంట్ సందర్శనకు అతిథిగా ఆహ్వానించారు. మీకు, మీ జీవిత భాగస్వామికి వసతి, అన్ని భోజనాల కోసం వారు చెల్లింపు చేశారు. అలాంటి సందర్భంలో మీరు ఏమి చేయాలి?

మీ మేనేజర్ అనుమతికి లోబడి, మీరు ప్లాంట్ సందర్శన ఆహ్వానాన్ని అంగీకరించవచ్చు, కాని మీ యొక్క, మీ జీవిత భాగస్వామి యొక్క వసతి, భోజన ఖర్చులను చెల్లించే ఆఫర్‌ను మీరు తిరస్కరించాలి.

క్లయింట్‌కు అత్యవసరంగా డెలివరీ చేయాల్సిన ఆప్టార్ ఉత్పత్తులను సరిహద్దు వద్ద నిలిపివేశారు. ఉత్పత్తులను త్వరగా విడుదల చేయడానికి, ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు నేరుగా కొద్ది మొత్తంలో (50 యుఎస్ డాలర్లు) చెల్లించాలని కస్టమ్స్ ఏజెంట్ మీకు చెప్పారు. అలాంటి సందర్భంలో మీరు ఏమి చేయాలి?

ఈ సందర్భంలో మీ క్లయింట్ ప్రయోజనం, చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడం మధ్య ఒక సందిగ్ధత ఏర్పడుతుంది, కాని మీరు ఆ చెల్లింపు చేయడానికి అంగీకరించలేరు. ఆ పరిస్థితి నుంచి బయటపడేందుకు మీరు కాంప్లియెన్స్ అధికారి సహాయం కోరాలి.

# కానుకలు & ఆతిథ్యాల కోసం మార్గదర్శకాలు

**ఆప్టార్ అవినీతిని అస్సలు ఉపేక్షించదు. కాబట్టి కానుకలు అందించే లేదా స్వీకరించే విషయంలో మీరు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.**

## ఈ సందర్భంలో “కానుక” అంటే ఏమిటి?

“కానుక” అనేది సేవా బహుమతులతో సహా ఆర్థిక విలువ గల ఏదైనా పారితోషికం, సహాయం, వినోదం లేదా ఇతర వస్తువు అయి ఉండవచ్చు. ఆతిథ్యం అనేది రవాణా, బస లేదా భోజనాల రూపంలో స్వీకరించే కానుకలను వివరిస్తుంది.

వ్యాపార వ్యవహారాల నిర్వహణలో తగిన వినోదం లేదా కానుకలను అందించడం ద్వారా క్లయింట్స్, వ్యాపార భాగస్వాములతో మర్యాదగా వ్యవహరించడం వ్యాపార సంబంధాలను ఏర్పరచుకోవడానికి లేదా బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. అయితే, అలాంటి మర్యాదలు మన ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఉండాలి, అవినీతి ఉద్దేశాన్ని ఎప్పుడూ సూచించకూడదు లేదా దాచకూడదు. కానుకల విలువ మీ వృత్తిపరమైన విధుల నిర్వహణలో నిర్ణయాలను ఎప్పుడూ ప్రభావితం చేయకూడదు లేదా ఆసక్తి సంఘర్షణ (వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల మధ్య వైరుధ్యాలు తలెత్తే) పరిస్థితిని కలిగించకూడదు. అందువల్ల, మీ మేనేజర్ మరియు/లేదా కాంప్లియెన్స్ అధికారి ఆమోదంతో, చట్టబద్ధమైన వ్యాపార ప్రయోజనంతో కూడిన సహేతుకమైన కానుకలను మాత్రమే అందించవచ్చు లేదా స్వీకరించవచ్చు.

**ఆప్టార్ అందించగల లేదా స్వీకరించగల బహుమతులకు 50 యుఎస్ డాలర్లు/యూరోల పరిమితిని నిర్దేశించబడింది. ఆతిథ్యానికి సంబంధించి, యునైటెడ్ స్టేట్స్, యూరప్, గల్ఫ్ ప్రాంతానికి ఒక్కొక్కరికి 100 యుఎస్ డాలర్లు/యూరోల మరియు ఆసియా, లాటిన్ అమెరికాకు 70 యుఎస్ డాలర్లు/యూరోల పరిమితికి లోబడి మీరు వినియోగదారులను లేదా వ్యాపార భాగస్వాములను మధ్యాహ్న లేదా రాత్రి భోజనానికి ఆహ్వానించవచ్చు. అన్ని ఖర్చులు ప్రయాణ పాలసీకి లోబడి, అనుమతులను కలిగి ఉండాలి.**

జీవన వ్యయం దేశాన్ని బట్టి భిన్నంగా ఉండవచ్చు, కాబట్టి మీ స్థానిక వ్యాపార పరిస్థితులకు అనుగుణంగా ఉండే కానుకను ఎంచుకోవాలి.

### మీరు చేయాల్సినవి

- విలువైన కానుకలు లేదా ఆతిథ్య ఆఫర్‌ను గురించి కాంప్లియెన్స్ అధికారికి తెలియపరిచి, దానిని స్వీకరించడానికి లేదా వినియోగదారులకు అందించడానికి వ్రాతపూర్వక అనుమతి పొందాలి
- ఆప్టార్‌తో బిడ్ ప్రక్రియలో పాల్గొన్న సంభావ్య సరఫరాదారులు ఆఫర్ చేసే విలువైన కానుకలను తిరస్కరించాలి
- మీకు ఒక సదస్సు లేదా సమావేశానికి రావాలని ఆహ్వానం అందితే, మీరు దీని గురించి మీ మేనేజర్, కాంప్లియెన్స్ అధికారికి తెలియపరిచి, వారి నుంచి వ్రాతపూర్వక అనుమతి పొందాలి, ఈ ప్రయాణంలో బాగంగా బస అవసరమని భావిస్తే మీ ఖర్చులను ఆప్టార్ చెల్లించాలి.
- మీరు కేవలం వ్యాపార సంబంధిత ప్రయోజనాలకు సంబంధించిన రెస్టారెంట్‌కు వెళ్లే ఆహ్వానాలను అంగీకరించాలి లేదా అందించాలి, రెస్టారెంట్ రకం సరసమైనదిగా అలాగే ప్రతి వ్యక్తికి అయ్యే ఖర్చు 70/100 యుఎస్ డాలర్లు/యూరోల పరిమితికి అనుగుణంగా ఉండాలి.

### మీరు చేయకూడనివి

- సరఫరాదారు లేదా వినియోగదారుల నుంచి అందుకున్న ఏవైనా కానుకల సమాచారాన్ని దాచవద్దు
- కాంప్లియెన్స్ అధికారి, మీ మేనేజర్ నుండి వ్రాతపూర్వక అనుమతి పొందకుండా, వ్యాపార భాగస్వామి అందించే విలువైన పర్యటనలను అంగీకరించవద్దు.
- వ్యాపారపరమైన నిర్ణయాలను ప్రభావితం చేసే విలువైన కానుకలు ఇవ్వజూపడం లేదా అంగీకరించడం




## ఎలా స్పందించాలి?

ప్రస్తుతం కొత్త సరఫరాదారుల ఎంపిక కోసం ఆప్టార్ టెండర్ విధానాన్ని అనుసరిస్తోంది. ఆ బిడ్డింగ్ దశలో, సరఫరాదారుల్లో ఒకరు తమ సౌకర్యాలను, వారు చేసిన పనులకు ఉదాహరణలను మీకు చూపించడానికి విదేశాల్లో గల ఒక చక్కటి ప్రదేశానికి మిమ్మల్ని ఆహ్వానించారు. వారు మీ పర్యటన, వసతి ఖర్చులను చెల్లించడానికి సంసిద్ధత తెలిపారు. అలాంటి సందర్భంలో మీరు ఎలా స్పందించాలి?

టెండర్ ప్రక్రియ కొనసాగే సమయంలో మీరు సరఫరాదారుల నుంచి ఎటువంటి ఆహ్వానాన్ని అంగీకరించకూడదు. దీని కోసం ఎల్లప్పుడూ కాంప్లియెన్స్ అధికారి ఆమోదం పొందడం, కొనుగోలు విభాగం మార్గదర్శకాలను పాటించడం తప్పనిసరి.

ఆప్టార్‌తో ఫలవంతమైన సహకారానికి వినియోగదారులు కృతజ్ఞతాపూర్వక కానుకగా, మీరు ఒక ట్యాబ్లెట్ అందుకున్నారు. దీనిని మీరు ఇమెయిల్‌లను తనిఖీ చేయడానికి అలాగే మీ వృత్తిపరమైన బాధ్యతల నిర్వహణ కోసం ఉపయోగించవచ్చు. మీరు దానిని తీసుకోవచ్చా?

వినియోగదారులు బహుశా మీరు చేసిన మంచి పనికి ధన్యవాదాలు చెప్పాలనుకున్నా కూడా, అది ఒక ఖరీదైన కానుక అలాగే అది 50 యుఎస్ డాలర్లు/యూరోల పరిమితి కంటే అధికం కాబట్టి మీరు దానిని స్వీకరించరాదు. మీరు ఆ కానుక అందించాలని భావించిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపి, మీ అంతర్గత సమ్మతి విధానాల కారణంగా దానిని మీరు స్వీకరించలేకపోతున్నట్లు వారికి వివరించాలి.

మరింత సమాచారం కోసం, ముఖ్యంగా విరాళాలు, స్పాన్సర్‌షిప్ గురించిన మరిన్ని మార్గదర్శకాల కోసం, దయచేసి మా ప్రత్యేక విరాళాలు, స్పాన్సర్‌షిప్ పాలసీ (G17) ని చూడండి

# ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం)

**ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) అనేది కేవలం నాయకులు, డైరెక్టర్లు లేదా మేనేజర్లకు మాత్రమే పరిమితం కాదు: కంపెనీలోని ఎవరైనా అలాంటి పరిస్థితిని ఎదుర్కోవచ్చు. తగిన చర్యలు తీసుకోవడానికి దానిని గుర్తించగలగడం చాలా ముఖ్యం.**

### ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) అంటే ఏమిటి?

ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) అనేది మీ వ్యక్తిగత ఆసక్తులు మొత్తంగా కంపెనీ ప్రయోజనాలకు ఆటంకం కలిగించే లేదా ఆటంకం కలిగిస్తున్నట్లుగా కనిపించే పరిస్థితిని సూచిస్తుంది. ఈ పరిస్థితి మీరు వృత్తిపరమైన విధుల కంటే వ్యక్తిగత ప్రయోజనానికి ప్రాధాన్యమిచ్చేది అయి ఉండవచ్చు. ఇలాంటి పరిస్థితిలో, మీ వ్యక్తిగత ఆసక్తులు మీ వృత్తిపరమైన విధుల నిర్వహణలో మీ నిర్ణయాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది, మీ వృత్తిపరమైన విధులను నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించుటను ఇలాంటి పరిస్థితులు కష్టతరం చేయవచ్చు. మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా దీనిలో ప్రమేయం గల ఇతర సంస్థలు కంపెనీలో మీ స్థాయి కారణంగా అనుచిత వ్యక్తిగత ప్రయోజనాలను పొందినప్పుడు కూడా ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) తలెత్తవచ్చు.

ప్రయోజనాల సంఘర్షణ అప్పుడప్పుడు లేదా శాశ్వతంగా సంభవించవచ్చు.

ఆప్టార్‌కు చెందిన లేదా కార్పొరేట్ ఆస్తి, సమాచారం లేదా పదవిని ఉపయోగించడం ద్వారా కనుగొనబడిన అవకాశాలను మీరు వ్యక్తిగతంగా తీసుకోకూడదు; కార్పొరేట్ ఆస్తులు, ఆస్తి, సమాచారం లేదా పదవిని వ్యక్తిగత లాభం కోసం ఉపయోగించకూడదు లేదా ఆప్టార్‌తో పోటీ పడకూడదు. ఉద్యోగులు, అధికారులు, డైరెక్టర్లు అవకాశం వచ్చినప్పుడు దాని చట్టబద్ధమైన వ్యాపార ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆప్టార్‌పై ఉంది.

## ఎలా స్పందించాలి?

మీ బంధువుల్లో ఒకరు ట్యాక్సీ కంపెనీ స్వంతంగా కలిగి ఉన్నారు, వారి డ్రైవర్లు చాలా ప్రొఫెషనల్ కాబట్టి మీరు వారి సేవలను ఆప్టార్‌కు ప్రతిపాదించాలనుకుంటున్నారు.

**మీరు మీ వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రయోజనాలను కలపకూడదు: మీ బంధువు చాలా మంచి సేవలను అందించవచ్చు, కాని మీరు వారికి కొత్త వ్యాపార అవకాశాన్ని కల్పించేందుకు వారికి అనుకూలంగా వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నారు, ఆప్టార్ ప్రయోజనం కోసం కాదు.**

మీ జీవిత భాగస్వామిని ఇటీవల ఆప్టార్ పోటీదారుల్లో ఒకరు నియమించుకున్నారు, కానీ మీరు ఇరువురూ గోప్యతా నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తున్నారు, మీరు వారితో ఎటువంటి సమాచారాన్ని పంచుకోరు. ఇది ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) అవుతుందా, అప్పటికీ మీరు దానిని వెల్లడించాలా?

**అవును, ఇది నిజంగా ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి భాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) అవుతుంది మరియు గోప్యతకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు మిమ్మల్ని రక్షించడానికి, అలాగే మీకు గోప్యతా స్క్రీన్‌ను అందించడం, ఒకవేళ వర్తిస్తే మీ హోమ్-ఆఫీస్ రోజును మార్చడం మొదలైనటువంటి ఏవైనా నిర్దిష్ట చర్యలు తీసుకోవడానికి మీరు దీని గురించి మీరు హెచ్ఆర్, కాంప్లియెన్స్ అధికారికి వెల్లడించాలి.**

## ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం)ను మీరు ఎలా నిర్వహించాలి?

### సంఘర్షణను గుర్తించడం

అత్యంత కష్టమైన విషయం ఏమిటంటే, మీరు ఒక సంఘర్షణ పరిస్థితిలో ఉన్నారని తెలుసుకోవడం. మీకు ఏదైనా సందేహం ఉంటే, ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మీకు మీరే కింది ప్రశ్నలు వేసుకోండి:

**"నేను ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తున్నాను"?**
మీరు మీ స్వంత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా? మీరు స్నేహితుడి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా లేదా ఆప్టార్ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా?

**"నేను ఎవరి ప్రయోజనం కోసం పనిచేయాలి"?**
ఆప్టార్ ఉద్యోగిగా లేదా ప్రతినిధిగా, మీరు కంపెనీ అత్యుత్తమ ప్రయోజనాల కోసం పనిచేయాలి.

### సంఘర్షణను వెల్లడించడం

ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) అప్పుడప్పుడు తలెత్తేది అయితే దాని గురించి మీ మేనేజర్, కాంప్లియెన్స్ అధికారికి నేరుగా వెల్లడించండి లేదా అది శాశ్వతంగా కొనసాగేది అయితే వార్షిక ప్రవర్తనా నియమావళి ధృవీకరణ ప్రక్రియ ద్వారా దాని గురించి వెల్లడించండి.

### ప్రమేయం లేకుండా ఉండడం

నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మీరు ఏవిధంగానూ పాల్గొనవద్దు, ప్రయోజన సంఘర్షణ (వ్యక్తిగత ఆసక్తులు వృత్తి బాధ్యతలకు విరుద్ధంగా ఉండడం) లేని వ్యక్తి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొనేలా చేయండి.

# గోప్యత

**ఆప్టార్ పరిజ్ఞానం, ఇతర గోప్యతా సమాచారం మా విజయానికి కారణమైన అత్యంత విలువైన కంపెనీ ఆస్తులు, వాటిని ఎల్లప్పుడూ రక్షించాల్సి ఉంటుంది.**

### గోప్యతా సమాచారం అంటే ఏమిటి?

ప్రస్తుత లేదా అంచనా వేసిన ఆప్టార్ వ్యాపార కార్యకలాపాల గురించి ప్రజలకు అందుబాటులో లేని ఏదైనా సమాచారం గోప్యతా సమాచారంలో ఉంటుంది, ఇందులో ఒకవేళ వెల్లడి అయితే పోటీదారులకు ఉపయోగకరంగా ఉండేది లేదా కంపెనీకి లేదా దాని వినియోగదారులకు హాని కలిగించేది అయిన సమాచారం భాగంగా ఉంటుంది. అలాగే ఇందులో ఆప్టార్ లావాదేవీలు నిర్వహించు కంపెనీల గురించి అంటే వినియోగదారులు, సరఫరాదారుల గురించి బహిర్గతం చేయని ముఖ్యమైన సమాచారం, వినియోగదారులు ఆప్టార్‌కు అప్పగించిన సమాచారం కూడా ఉంటుంది.

### ఇబ్బందులు ఏమిటి?

- వ్యాపార నష్టం
- సాంకేతికతను దోపిడీ చేయడం లేదా దాని నకిలీ సృష్టించడం
- అవిశ్వాస చట్ట ఉల్లంఘనలు వంటి చట్టపరమైన ఉల్లంఘనలు
- వ్యక్తిగత క్రమశిక్షణా చర్యలు

### మీరు చేయాల్సినవి

- ఆప్టార్ గోప్యతా సమాచారాన్ని ఎల్లప్పుడూ రక్షించడం
- మీ రోజువారీ పనిలో మీరు నిర్వహిస్తున్న సమాచార గోప్యత స్వభావాన్ని అర్థం చేసుకోవడం
- ప్రయాణాల సమయంలో (విమానాశ్రయం, విమానం, రైలు) బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేటప్పుడు గోప్యతా స్క్రీన్ వంటి తగిన సాధనాలను ఉపయోగించడం లేదా కార్యాలయం/ఇంటి వెలుపల పని చేయకుండా ఉండడం

### మీరు చేయకూడనివి

- మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా ఇతర ఉద్యోగేతరులతో ఏదైనా గోప్యతా సమాచారాన్ని పంచుకోవడం
- ఎలివేటర్స్, రెస్టారెంట్లు, విమానాలు మొదలైన బహిరంగ ప్రదేశాలలో గోప్యతా విషయాలను చర్చించడం
- ఆప్టార్ సమాచారాన్ని పంపడానికి లేదా నిల్వ చేయడానికి వ్యక్తిగత ఇమెయిల్ చిరునామాలు లేదా ఏదైనా ఇతర సురక్షితం కాని వెబ్‌సైట్ వంటి ఆమోదించబడని ఏదైనా సమాచార సాంకేతికతను ఉపయోగించడం

## ఎలా స్పందించాలి?

మీరు ఒకప్పుడు బాగా కలుస్తూ ఉండే ఆప్టార్ మాజీ సహోద్యోగిని కలిశారు, అయితే ఆ వ్యక్తి కంపెనీని వదిలి వెళ్లిన తరువాత వినియోగదారుని కోసం పని చేయడానికి వెళ్లారు. మీరు పనిచేస్తున్న కొత్త ప్రాజెక్టుల గురించి తెలుసుకోవడానికి వారు ఆసక్తిగా ఉన్నారు. మీరు వారికి ఎంత వరకు సమాచారం ఇవ్వగలరు?

మీరు ఎప్పుడూ ఆప్టార్ సమాచారాన్ని బయటి వారెవరికీ వెల్లడించకూడదు. మీరు ఆ మాజీ సహోద్యోగికి మంచి మిత్రులు అయినప్పటికీ, మీ ప్రస్తుత ప్రాజెక్టులకు సంబంధించి ఎటువంటి సమాచారం వారితో పంచుకోకూడదు ఎందుకంటే అది ఆప్టార్ ప్రయోజనాలకు హాని కలిగించవచ్చు.

మీరు కొన్ని గంటల పాటు విమానం/రైలు ప్రయాణంలో ఉన్నారు, కొత్త ఉత్పత్తి ప్రారంభాలకు సంబంధించి మీకు ముఖ్యమైన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ డ్రాఫ్ట్ చేయాల్సి ఉంది. ఆ పర్యటన సమయంలో మీరు ఆ పని చేయగలరా?

మీరు అస్సలు తీరిక లేకుండా ఉన్నప్పటికీ, మీరు చేస్తున్న పని గురించిన సమాచారాన్ని రక్షించే గోప్యతా స్క్రీన్ లేకుండా మీరు ప్రయాణంలో ఎప్పుడూ బహిరంగ ప్రదేశాల్లో పని చేయకూడదు. మీ పక్కన కూర్చున్న వ్యక్తి పోటీదారు/ వినియోగదారు కోసం పనిచేసేవారు అయి ఉండవచ్చు, దానివల్ల మీరు ఆప్టార్ రహస్య సమాచారాన్ని ప్రమాదంలో పడేయవచ్చు.

మరింత సమాచారం కోసం, దయచేసి మా సోషల్ మీడియా పాలసీని చూడండి.



## గోప్యతా సమాచారానికి గల ప్రమాదానికి ఉదాహరణ: ఇమెయిల్ భద్రత, ఫిషింగ్‌పై దృష్టి సారించడం

కంపెనీల పరిమాణంతో సంబంధం లేకుండా, తరచూ సైబర్ నేరస్థులు వాటిని లక్ష్యంగా చేసుకుంటారు. సాధారణంగా వారు సున్నితమైన సమాచారం దొంగిలిస్తారు, దీని ద్వారా వ్యాపారాలకు చాలా క్లిష్టమైన పరిస్థితులను కల్పిస్తారు. కంపెనీ వనరులను యాక్సెస్ చేయడానికి కార్పొరేట్ ఉద్యోగుల క్రెడెన్షియల్స్ వంటి సున్నితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి అత్యంత ప్రసిద్ధి చెందిన, విజయవంతమైన పద్ధతుల్లో ఒకటి ఫిషింగ్.

### ఫిషింగ్ అంటే ఏమిటి?

ఫిషింగ్ అనేది ఒక రకమైన సైబర్ దాడి, ఇది ఒక సైబర్ నేరస్థుడు సోషల్ ఇంజనీరింగ్ ఉపయోగించి బాధితుడిని ఏదైనా చేసేలా ప్రేరేపించడం. వారి లాగిన్ ఆధారాలను హానికరమైన వెబ్‌సైట్ ఫారమ్ ద్వారా అందించమని వారిని కోరడం లేదా వైర్ బదిలీ ద్వారా నిధులు పంపమని కోరడం (CEO మోసం పథకాలలో ఉన్నట్లుగా) వారి లక్ష్యం కావచ్చు.

### ఇబ్బందులు ఏమిటి?

మీరు వారు చెప్పినట్లు చేస్తే మాత్రమే ఫిషింగ్ దాడులు విజయవంతమవుతాయి. ఫిష్ దాడి బారిన పడటం వల్ల వైరస్ ఇన్ఫెక్షన్లు, రాన్సమ్‌వేర్, గుర్తింపు వివరాలను దొంగిలించడం, డేటా దొంగతనం, మరిన్నింటికి దారితీయవచ్చు. స్కామర్‌లు మీ సంస్థపై దాడి చేయడానికి మీ పరికరాలను కూడా ఉపయోగిస్తారు. స్కామర్‌లు ఉపయోగించే ఫిషింగ్ పద్ధతుల గురించి బాగా అవగాహన ఉన్నప్పటికీ, నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఫిషింగ్ వ్యూహాల కారణంగా ప్రజలు మోసపోతూనే ఉన్నారు. తాజా ధోరణులకు, ప్రస్తుత సంఘటనలకు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు అనుగుణంగా స్కామర్‌లు వారి ఫిషింగ్ ఇమెయిల్ పద్ధతులను నిరంతరం మారుస్తూ ఉంటారు.

### ఎలా స్పందించాలి?

ఔట్‌లుక్, జీమెయిల్, యాపిల్ మెయిల్ వంటి ఆధునిక ఇమెయిల్ క్లయింట్‌లు హానికరమైన కోడ్ లేదా అటాచ్‌మెంట్‌లను కలిగి ఉన్న ఇమెయిల్‌లను ఫిల్టర్ చేయడంలో గొప్పగా పని చేస్తాయి. మీ ఇన్‌బాక్స్‌లోకి ఫిషింగ్ ఇమెయిల్ వచ్చినంత మాత్రాన, మీ కంప్యూటర్ వైరస్ లేదా మాల్వేర్ బారిన పడిందని అర్థం కాదు. మీకు 100 శాతం నమ్మకంగా ఉంటే తప్ప, మీరు గుర్తుతెలియని వారు పంపిన ఇమెయిల్‌లోని లింక్‌ను ఎప్పుడూ క్లిక్ చేయకూడదు లేదా దానిలో గల అటాచ్‌మెంట్‌ను తెరవకూడదు. అలాంటి మెయిల్ పంపినవారికి మీరు ఎప్పుడూ ప్రతిస్పందన పంపవద్దు — మీకు మరిన్ని మెయిల్‌లు పంపవద్దని కూడా వారికి చెప్పకూడదు. అనుమానాస్పద ఇమెయిల్ మీకు తెలిసిన వారి నుండి లేదా మీరు ఉపయోగించే కంపెనీ నుండి వచ్చినట్లు కనిపించినా, సందేశం చట్టబద్ధమైనదో కాదో చూడటానికి వారితో తనిఖీ చేసుకోండి. ఇమెయిల్‌కు ప్రతిస్పందన ఇవ్వకండి. అది మీకు తెలిసిన వారి నుండి వచ్చినట్లు కనిపిస్తే, కొత్త ఇమెయిల్ సందేశాన్ని క్రియేట్ చేసి లేదా ఆ వ్యక్తికి టెక్స్ట్ చేసి లేదా కాల్ చేసి వారు మీకు మెయిల్ పంపారా అని అడిగి నిర్ధారణ చేసుకోండి. ఆ ఇమెయిల్‌ను ఫార్వార్డ్ చేయవద్దు, ఎందుకంటే అది ఫిషింగ్ దాడులను మరింత వ్యాపింపజేస్తుంది. ఇమెయిల్ మీ బ్యాంక్, జిమ్, వైద్య సంస్థ లేదా ఆన్‌లైన్ రిటైలర్ వంటి మీరు ఉపయోగించే కంపెనీ నుండి వచ్చినట్లు చెప్పుకుంటే, వారి వెబ్‌సైట్‌కి వెళ్లి అక్కడి నుండి వారిని సంప్రదించండి. అంతేగానీ, ఆ ఇమెయిల్‌లోని ఏ లింక్‌లను క్లిక్ చేయవద్దు. చివరగా, మీరు మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌లోని రిపోర్ట్ మెసేజ్ బటన్‌ను ఉపయోగించి అనుమానాస్పద ఇమెయిల్‌లను నివేదించవచ్చు లేదా సర్వీస్ నవ్ ఎంపిక ద్వారా నేరుగా ఐఎస్ సపోర్ట్ సెంటర్‌ను సంప్రదించవచ్చు లేదా ఎక్స్‌టెన్షన్ 2222కు ఫోన్ చేయవచ్చు. ఎంత చిన్న అసాధారణత కనిపించినా, ఆ సంఘటనలను వెంటనే నివేదించడం ముఖ్యం, తద్వారా ఐఎస్, సైబర్‌సెక్యూరిటీ బృందాలు ఆప్టార్‌కు పొంచి ఉన్న ప్రమాదం, ప్రభావాన్ని గురించి త్వరగా దర్యాప్తు చేయగలవు. ఎవరిని సంప్రదించాలో మీకు తెలియకపోతే, ఈ విషయాన్ని కాంప్లియెన్స్ అధికారికి నివేదించడానికి వెనుకాడకండి, వారు సైబర్‌సెక్యూరిటీ బృందాలకు ఈ సమాచారం చేరవేస్తారు.

పైన పేర్కొన్న విషయాలతో సంబంధం లేకుండా, ఈ ప్రవర్తనా నియమావళిలోని ఏదీ కూడా ఫెడరల్ సెక్యూరిటీస్ చట్టాన్ని ఉల్లంఘించడం గురించి లేదా అధికారం లేదా చట్టబద్ధంగా తప్పనిసరి చేయబడిన ఏదైనా బహిర్గతం చేయడం గురించి యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమీషన్ ("ఎస్ఇసి") తో నేరుగా కమ్యూనికేట్ చేయడాన్ని నిషేధించదు, ఇందులో యుఎస్ ఫెడరల్ చట్టం లేదా నియంత్రణ విజిల్‌బ్లోయర్ నిబంధనల కింద రక్షించబడిన బహిర్గతం కూడా ఉంటుంది. ఉద్యోగులు, అధికారులు, డైరెక్టర్లు ఎస్ఇసితో నేరుగా కమ్యూనికేట్ చేయడానికి ముందు కంపెనీ నుండి అనుమతి పొందాల్సిన అవసరం లేదు [లేదా ఇతర ప్రభుత్వ అధికారం, అటువంటి కమ్యూనికేషన్ చట్టబద్ధంగా తప్పనిసరి అయితే]. అదనంగా, ఈ ప్రవర్తనా నియమావళిలోని ఏదీ కూడా ఫెడరల్ ప్రభుత్వ ఒప్పందం స్థూల దుర్వినియోగం, ఫెడరల్ నిధుల స్థూల వృధా, ఫెడరల్ ప్రభుత్వ ఒప్పందానికి సంబంధించిన అధికార దుర్వినియోగం, ప్రజారోగ్యం లేదా భద్రతకు గణనీయమైన, నిర్దిష్ట ప్రమాదం లేదా ఫెడరల్ ప్రభుత్వ ఒప్పందానికి సంబంధించిన చట్టం, నియమం లేదా నియంత్రణ ఉల్లంఘనకు రుజువుగా వ్యక్తి సహేతుకంగా విశ్వసించే సమాచారాన్ని బహిర్గతం చేయకుండా నిషేధించదు. అటువంటి బహిర్గతం చేయడం వలన ఒక వ్యక్తిని డిశ్చార్జ్ చేయడం, తగ్గించడం లేదా వివక్ష చూపడాన్ని ఆప్టార్ నిషేధిస్తుంది.

# డేటా గోప్యత

**మా వినియోగదారులు, సరఫరాదారులు, ఇతర సర్వీస్ ప్రొవైడర్స్, అలాగే మా ఉద్యోగులు, కాంట్రాక్టర్ల వ్యక్తిగత డేటా గోప్యంగా ఉంచడం, అలాగే దాని సంరక్షణ ఆస్టార్‌కు అత్యంత ముఖ్యమైనది. మేము పనిచేసే ప్రతిచోటా యూరోపియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (GDPR) కు కట్టుబడి ఉండడం మాకు చాలా ముఖ్యం.**

## డేటా ప్రైవసీ (సమాచార గోప్యత) అంటే ఏమిటి?

వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్‌కు వర్తించే అన్ని నియమ, నిబంధనలను, అలాగే వారి వ్యక్తిగత, కుటుంబ జీవితం, ఇల్లు, కమ్యూనికేషన్‌లకు సంబంధించి వారికి గల హక్కులు, స్వేచ్ఛను డేటా ప్రైవసీ (సమాచార గోప్యత) కవర్ చేస్తుంది.

## వ్యక్తిగత డేటా అంటే ఏమిటి?

వ్యక్తిగత డేటా అంటే ఒక వ్యక్తికి సంబంధించిన ఏదైనా సమాచారం, అది నేరుగా గుర్తించదగినది (ఉదా. పేరు, ఇమెయిల్ అడ్రస్) లేదా పరోక్షంగా గుర్తించదగినది (ఉదా. సామాజిక భద్రత సంఖ్య, లొకేషన్ డేటా, IP చిరునామా).

ఒక వ్యక్తి యొక్క సామాజిక భద్రతా సంఖ్య, కమ్యూనికేషన్‌ల కంటెంట్, బ్యాంకింగ్ వివరాలు, వారి జాతిని లేదా జాతీయతను బహిర్గతం చేసే సమాచారం, రాజకీయ అభిప్రాయాలు, మతపరమైన లేదా తాత్విక నమ్మకాలు, ట్రేడ్ యూనియన్ సభ్యత్వం, జన్యు సమాచారం, బయోమెట్రిక్ సమాచారం, ఆరోగ్య సమాచారం లేదా ఒక వ్యక్తి లైంగిక ధోరణి గురించిన సమాచారం వంటి సున్నితమైన సమాచారం అనేది చాలా కఠినమైన నియమాలకు లోబడి ఉండే వ్యక్తిగత సమాచారం, అయితే కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించకుండా ఎట్టిపరిస్థితుల్లోనూ దీనిని ఉపయోగించకూడదు.

మరింత సమాచారం కోసం, దయచేసి గోప్యతా విధానం మరియు ఉద్యోగుల వ్యక్తిగత డేటా యాక్సెస్ విధానాన్ని చూడండి.

## ఇబ్బందులు ఏమిటి?

- డేటా పరిరక్షణ అధికారుల నుండి భారీ జరిమానాలు, బహిరంగ హెచ్చరికలు వంటి పరిపాలనాపరమైన చర్యల ఇబ్బందులు
- సివిల్, క్రిమినల్ బాధ్యతల ఇబ్బందులు
- ప్రతిష్టపరమైన ఇబ్బందులు
- ఉద్యోగులపై తీసుకోగల క్రమశిక్షణా చర్యలు

## మీరు చేయాల్సినవి

- వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్ ప్రమేయం గల కొత్త ప్రాజెక్ట్ విషయంలో సర్వీస్ నవ్ ఎంపిక ద్వారా నిర్దిష్ట టికెట్‌ను ఓపెన్ చేయండి
- వ్యక్తిగత డేటాకు సంబంధించి డేటాబేస్ అనధికారికంగా వినియోగించడం లేదా డేటా నష్టం వంటి ఘటన జరిగినప్పుడు లేదా ఒక వ్యక్తి నుండి వారి వ్యక్తిగత డేటాకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు వచ్చిన సందర్భంలో కాంప్లియెన్స్ విభాగాన్ని సంప్రదించండి
- వ్యక్తిగత డేటాను ఫార్వార్డ్ చేసేటప్పుడు వ్యక్తిగత డేటాను కలిగి ఉన్న అన్ని ఫైల్‌లకు పాస్‌వర్డ్ రక్షణ కల్పించండి మరియు/లేదా ఇమెయిల్‌లను ఎన్‌క్రిప్ట్ చేయండి

## మీరు చేయకూడనివి

- ఆస్టార్ యొక్క ఏదైనా డేటాబేస్‌లో (హెచ్‌ఆర్ ఫైల్‌లు, సిఆర్ఎమ్ డేటాబేస్ లేదా ఏదైనా అంతర్గత డైరెక్టరీతో సహా, కానీ వీటికే పరిమితం కాకుండా) అందుబాటులో ఉన్న వ్యక్తిగత డేటాను ఉపయోగించే అధికారం ఉందో లేదో ముందుగా తనిఖీ చేయకుండానే దానిని ఉపయోగించడం
- ఆస్టార్ పరిధిలో మీ రోజువారీ కార్యకలాపాల సమయంలో మీకు అందుబాటులో ఉన్న ఏదైనా వ్యక్తిగత డేటాను మీ వ్యక్తిగత సందేశ వ్యవస్థ లేదా మీ వ్యక్తిగత ల్యాప్‌టాప్‌లో నిల్వ చేయడం లేదా ఏదైనా అనధికారిక థర్డ్ పార్టీతో దానిని పంచుకోవడం

## ఎలా స్పందించాలి?

మీ దగ్గరి బంధువులలో ఒకరు మీ ఆస్టార్ ఆఫీసు దగ్గర కొత్త రెస్టారెంట్ తెరుస్తున్నారు. వారి వ్యాపారాన్ని ప్రారంభించడంలో సహాయపడటానికి, మీ సహోద్యోగుల ఇమెయిల్‌ల జాబితాను వారికి పంపాలని మీరు నిర్ణయించుకున్నారు, తద్వారా వారు రెస్టారెంట్‌ను గురించి ప్రచారం చేసుకోవచ్చని మీరు భావించారు. అది అనుమతించబడుతుందా?

ఇమెయిల్ అడ్రస్ అనేది వ్యక్తిగత డేటా, ముందస్తు అనుమతి లేదా సమ్మతి లేకుండా దానిని ఉపయోగించకూడదు.

కొత్త ప్రాస్పెక్ట్‌లను సంప్రదించే సందర్భంలో, మీరు ఆస్టార్ ఉత్పత్తి గురించి ఇమెయిల్ ప్రచారం చేయాలనుకుంటున్నారు. అది అనుమతించబడుతుందా?

అవును, కొన్ని షరతులకు లోబడి, మీరు లక్ష్యంగా చేసుకున్న వ్యక్తుల ఇమెయిల్ చిరునామాలు చట్టబద్ధంగా పొందారని నిర్ధారించడం వంటి కొన్ని ముందస్తు ధృవీకరణలకు లోబడి ఇమెయిల్ ప్రచారం చేయడానికి మీకు అనుమతి లభిస్తుంది. అలాంటి అభ్యర్థన కోసం దయచేసి కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించండి.



# మానవ హక్కులు మరియు సుస్థిరత

## పర్యావరణ స్థిరత్వం

వర్తించే అన్ని పర్యావరణ, ఆరోగ్య, భద్రతా చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా పనిచేయడం ఆప్టార్ విధానం.

పర్యావరణంపై మా ప్రభావాన్ని తగ్గించడం కోసం మేము ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేసే, ఉపయోగించే, తిరిగి ఉపయోగించే మా విధానాన్ని మార్చడానికి, సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థకు మరింత తోడ్పాటునందించడానికి మా ఉత్పత్తుల అధిక నాణ్యతను కొనసాగిస్తూనే మేము బలమైన నిబద్ధతతో మరింత ముందుకు వెళ్తున్నాము.

మరింత సమాచారం కోసం, దయచేసి మా వార్షిక స్థిరత్వ నివేదికను చూడండి.

## మానవ హక్కులు

ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులను గౌరవించడానికి, ప్రోత్సహించడానికి ఆప్టార్ కట్టుబడి ఉంది.

మేము 2020లో ఐక్యరాజ్యసమితి గ్లోబల్ కాంపాక్ట్‌పై సంతకం చేసాము, ఇది మానవ హక్కుల గురించిన సార్వత్రిక ఒప్పందం, పర్యావరణం మరియు అభివృద్ధి గురించిన రియో ఒప్పందం, అలాగే అవినీతికి వ్యతిరేకంగా  ఐక్యరాజ్యసమితి సమావేశం నుండి పొందిన విస్తృత సామాజిక లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులు, సూత్రాలు, వ్యూహాత్మక చర్యల అమలు దిశగా ఒక గొప్ప ముందడుగు.

## ఆధునిక బానిసత్వం, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ వంటి వాటిని నిషేధించడం

ఆధునిక బానిసత్వం, మానవ అక్రమ రవాణా ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించే నేరాలు. బలాన్ని ఉపయోగించి, మోసం చేసి, లేదా బలవంతంగా ఒక వ్యక్తితో వారి ఇష్టానికి వ్యతిరేకంగా పని చేయించుకోవడం, లేదా తీవ్రమైన హాని గురించి భయపెట్టి ఒక వ్యక్తి నుండి శ్రమను పొందడంగా తరచుగా భావించబడే మానవ అక్రమ రవాణాలో ఒక వ్యక్తి శ్రమను దోపిడీ చేసే లేదా వారి స్వేచ్ఛను హరించే అనేక రకాల ప్రవర్తన భాగంగా ఉంటుంది.

- లైంగిక అక్రమ రవాణాలో పాల్గొనడం లేదా వాణిజ్య లైంగిక చర్యలను నిర్వహించడం (ఈ విధానం అధికార పరిధిలో చట్టబద్ధమైనప్పటికీ)
- ఉద్యోగి గుర్తింపు లేదా ఇమ్మిగ్రేషన్ పత్రాలను నాశనం చేయడం లేదా వాటికి యాక్సెస్ నిరాకరించడం
- ఉద్యోగులను నియమించుకోవడం కోసం ఉద్యోగానికి సంబంధించిన కీలక నిబంధనలు, షరతులను వెల్లడించకపోవడం వంటి  తప్పుదారి పట్టించే లేదా మోసపూరిత పద్ధతులను ఉపయోగించడం.
- స్థానిక కార్మిక చట్టాలను పాటించని నియామకదారులను ఉపయోగించడం
- ఉద్యోగుల నుండి నియామక రుసుము వసూలు చేయడం
- అమెరికా ప్రభుత్వ ఒప్పందంపై పనిచేయడానికి ఈ దేశానికి తీసుకురాబడిన కొంతమంది ఉద్యోగులకు తిరిగి వెళ్లడం కోసం రవాణా సౌకర్యం కల్పించడంలో విఫలమవడం.
- ఆతిథ్య దేశ ప్రమాణాలకు అనుగుణంగా లేని గృహ వసతి కల్పించడం
- చట్టం ప్రకారం అవసరమైన ఉద్యోగ ఒప్పందం లేదా వర్క్ డాక్యుమెంట్ అందించడంలో విఫలమవడం

అలాంటి నేరాలు లేదా కార్యకలాపాలేవీ మా కంపెనీ ఏవీ ఉపేక్షించదు, మా సరఫరాదారులు సైతం ఇలాంటి ప్రవర్తనను నిషేధిస్తారని మేము ఆశిస్తున్నాము.

తప్పుదారి పట్టించే లేదా మోసపూరిత నియామక పద్ధతులను ఉపయోగించడం లేదా నియామక రుసుము వసూలు చేయుటను ఆప్టార్ అస్సలు అనుసరించదు, అలాగే ఉద్యోగానికి సంబంధించిన అన్ని కీలక నిబంధనలు, షరతులను ఆప్టార్ స్పష్టంగా, పూర్తిగా తెలియజేస్తుంది. ఈ సందర్భంలో, వీసాలు లేదా గుర్తింపు పత్రాలను పొందడం, మరో దేశానికి రవాణా సదుపాయం, కార్మిక ధృవపత్రాలు, వైద్య పరీక్షలు లేదా నేపథ్య తనిఖీలు, నియామకదారులు వసూలు చేసే రుసుము వంటి వాటితో అనుబంధంగా ఉండే ఖర్చులన్నీ నియామక రుసుముల్లో భాగంగా ఉంటాయి. కార్మికులు ప్రత్యక్షంగా చెల్లించడం లేదా వేతనాల నుండి మినహాయించడం ద్వారా కూడా కార్మికుల నుండి ఆప్టార్ లేదా దాని ఏజెంట్లు ఎలాంటి నియామక రుసుములు వసూలు చేయరు. ఈ సూత్రాలకు కట్టుబడి ఉండే, స్థానిక కార్మిక చట్టాలకు అనుగుణంగా ఉండే నియామక సంస్థలను మాత్రమే ఆప్టార్ ఉపయోగిస్తుంది.

ఆ విషయంలో అప్టార్ అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకుంటుంది (సమావేశ సంఖ్య 138). బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, వారి సామర్థ్యాన్ని, వారి గౌరవాన్ని హరిస్తుంది, వారి శారీరక, మానసిక అభివృద్ధికి అది హానికరం కాబట్టి, మా కంపెనీలో బాల కార్మికులు లేకుండా చూసుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము.

ఈ నిషేధాలను ఆప్టార్ ప్రధానమైనవిగా పరిగణిస్తుంది, ఈ నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాల్లో గణనీయమైన జరిమానాలు విధిస్తుంది, దీని ఫలితంగా ఉద్యోగులు, సబ్ కాంట్రాక్టర్లు లేదా ఏజెంట్లను ఉద్యోగం నుండి తొలగించవచ్చు. అటువంటి ఉల్లంఘనల గురించి తెలిసిన ఉద్యోగులు వెంటనే వాటిని నివేదించాలి. ఈ నియమాల ఉల్లంఘనలకు సంబంధించి చట్టాలను అమలు తేసే సంస్థలకు లేదా ప్రభుత్వ అధికారులకు సహకరించడానికి ఆప్టార్ కట్టుబడి ఉంది.

మరింత సమాచారం కోసం, దయచేసి సుస్థిర కొనుగోలు చార్టర్ చూడండి.

వ్యాపారం నిజాయితీగా జరిగేలా చూసుకోవడానికి ఆప్టార్ బలమైన విధానాలను కలిగి ఉంది, అలాగే మా వ్యాపార భాగస్వాములందరి నుండి మేము ఇదేవిధమైన ప్రమాణాలను ఆశిస్తున్నాము.

ఆప్టార్ అభ్యర్థన మేరకు సరఫరా భాగస్వాములు సైతం ఈ విధానానికి అనుగుణంగా నడుచుకోవాలి. సరఫరాదారు ఈ ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారని మా దృష్టికి వస్తే, అటువంటి సరఫరాదారుతో సంబంధాలను రద్దు చేసుకునే హక్కు మాకు ఉంటుంది.

## సంక్లిష్ట ఖనిజాలు

డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, పరిసర దేశాల్లో సాయుధ బృందాలకు నిధులు అందించుట, మానవ హక్కుల ఉల్లంఘనలు, పర్యావరణ క్షీణతను పరిమితం చేసే ఉద్దేశ్యంతో అప్టార్ యుఎస్ డాడ్-ఫ్రాంక్ వాల్ స్ట్రీట్ సంస్కరణ, వినియోగదారుల రక్షణ చట్టం, సంఘర్షణ రహిత స్మెల్టర్ ప్రోగ్రామ్‌కు అనుగుణంగా నడుచుకుంటుంది.

ఈ ఉద్దేశ్యానికి అనుగుణంగా, టిన్, టాంటాలమ్, బంగారం, టంగ్‌స్టన్ సహా సంక్లిష్ట ఖనిజాల వినియోగానికి సంబంధించిన విచారణలు, వెల్లడి అవసరాలను ఆప్టార్ పాటిస్తుంది.

తన సరఫరాదారులందరూ సంక్లిష్ట ఖనిజాలు నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ఉండాలని, EICC/GeSI సంక్లిష్ట ఖనిజాలు రిపోర్టింగ్ టెంప్లేట్ ఉపయోగించి అవసరమైన అన్ని డిక్లరేషన్లను అందించాలని ఆప్టార్ ఆశిస్తోంది.

సరఫరాదారు ఈ లక్ష్యాలను పాటించకపోతే, సరఫరాదారు అటువంటి ఉల్లంఘనను సకాలంలో పరిష్కరించడానికి ప్రణాళికలను అభివృద్ధి చేసి, అమలు చేసి, డాక్యుమెంట్ చేయాలని భావిస్తున్నారు; ఉల్లంఘనను పరిష్కరించలేకపోతే, అటువంటి సరఫరాదారుతో సంబంధాన్ని రద్దు చేసుకునే హక్కు ఆప్టార్‌కు ఉంది.

# ఆర్థికపరమైన ఆంక్షలు

**ఒక యుఎస్, అంతర్జాతీయ కంపెనీగా, ఆప్టార్ అన్ని థర్డ్ పార్టీలు ఆంక్షల పరిధిలో లేరని నిర్ధారించుకోవడానికి నిర్దిష్ట విధానాలను సమగ్రపరిచింది. ప్రమాదకర పరిస్థితులను గురించి యాజమాన్యానికి లేదా కాంప్లియెన్స్ అధికారికి నివేదించడం కూడా ప్రతి ఉద్యోగి బాధ్యత.**

### ఆర్థికపరమైన ఆంక్షలు అంటే ఏమిటి?

విదేశీ, భద్రతా విధాన ప్రయోజనాల కోసం అంతర్జాతీయ వాణిజ్య, ఆర్థిక సంబంధాలను ఉపసంహరించుకోవడాన్ని ఆర్థిక ఆంక్షలుగా నిర్వచించారు. దేశ ప్రభుత్వాలు, బహుళజాతి సంస్థలు వారి ప్రయోజనాలకు ముప్పు కలిగించే లేదా అంతర్జాతీయ ప్రవర్తనా నిబంధనలను ఉల్లంఘించే రాష్ట్రాలు, వ్యక్తుల నిర్ణయాలను ప్రభావితం చేయడానికి ఆర్థిక ఆంక్షలు విధిస్తాయి.

ఆర్థిక ఆంక్షలను ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూరోపియన్ యూనియన్ మరియు కొన్ని నిర్దిష్ట దేశాలు జారీ చేస్తాయి.

ఆంక్షలు మొత్తంగా దేశాలను లేదా జాబితా చేయబడిన వ్యక్తులు లేదా కంపెనీలను, బ్లాక్ చేయబడిన వ్యక్తులను (ఎస్‌డిఎన్-ప్రత్యేకంగా నియమించబడిన జాతీయులు, బ్లాక్ చేయబడిన వ్యక్తులు) లక్ష్యంగా చేసుకోవచ్చు.

అమెరికా ఆంక్షలు విధించిన ప్రధాన దేశాలు:
**క్యూబా, ఇరాన్, ఉత్తర కొరియా, సిరియా, ఉక్రెయిన్‌లోని క్రిమియా ప్రాంతం.**

ఆర్థిక ఆంక్షలు వ్యాపారంపై వివిధ మార్గాల్లో ప్రభావం చూపుతాయి:

- ఎస్‌డిఎన్‌లతో అలాగే ఆ ఎస్‌డిఎన్‌లు స్వంతంగా కలిగి ఉన్న లేదా వాటి నియంత్రణలో ఉన్న సంస్థలతో వ్యాపార, ఆర్థిక లావాదేవీల నిర్వహణపై నిషేధం విధించడం.
- ఆంక్షలు విధించబడిన దేశాలకు కొన్ని వస్తువులు, సేవలు లేదా సాంకేతికతను ఎగుమతి చేయడంపై నిషేధం
- నిర్దిష్ట రకాల వస్తువులు, సేవలు లేదా సాంకేతికతకు అవసరమైన ఎగుమతి లైసెన్సులు
- నిర్దిష్ట రంగాల్లో పెట్టుబడులు పెట్టడంపై నిషేధం




### నష్టాలు ఏమిటి?

- చట్టపరమైన, క్రిమినల్ బాధ్యతల ఇబ్బందులు
- ఆర్థికపరమైన ఇబ్బందులు: కొన్నిసార్లు వంద మిలియన్ల డాలర్ల వరకు సైతం ఉండే అధిక జరిమానాలు
- ప్రతిష్ఠపరమైన ఇబ్బందులు

### మీరు చేయాల్సినవి

- ఆంక్షలు గల దేశం లేదా ఎస్‌డిఎన్ గురించి మీకు సందేహం ఉన్నప్పుడు కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించండి
- క్యూబా, ఇరాన్, సిరియా లేదా ఆంక్షలు విధించబడిన మరేదైనా దేశంలో కొత్త వ్యాపార అవకాశాల గురించి తెలిసినప్పుడు కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించండి
- మీ ఒప్పందాలలో సమ్మతి నిబంధనలను పొందుపరచడంలో మీకు సహాయం చేయమని కాంప్లియెన్స్ అధికారిని లేదా న్యాయ విభాగాన్ని అభ్యర్థించండి

### మీరు చేయకూడనివి

- క్యూబా, ఇరాన్, సిరియా, ఉత్తర కొరియా లేదా ఉక్రెయిన్‌లోని క్రిమియా ప్రాంతంలో [లేదా ఆంక్షలు గల ఏదైనా ఇతర దేశం లేదా ఎస్‌డిఎన్] వినియోగదారులు లేదా సరఫరాదారులతో వ్యాపార సంబంధాలు నిర్వహించడం
- ఆప్టార్ ఉత్పత్తులను కొనుగోలు చేసి వాటిని తిరిగి ఆంక్షలు గల దేశాలకు [లేదా ఎస్‌డిఎన్‌లకు] విక్రయించాలనే స్పష్టమైన ఉద్దేశం గల వినియోగదారులకు మన ఉత్పత్తులను విక్రయించడం

## ఎలా స్పందించాలి?

మన వినియోగదారుల్లో ఒకరు ఆప్టార్ డిస్పెన్సింగ్ సిస్టమ్‌లు కొన్నింటితో సహా కొన్ని తుది ఉత్పత్తులను క్యూబాలో విక్రయించాలనుకుంటున్నట్లు మీకు తెలియజేశారు. అలాంటి సందర్భంలో మీరు ఏమి చేయాలి?

**వినియోగదారుని తుది ఉత్పత్తి నిషేధిత దేశంలోకి చేరుతుంది, ఫలితంగా నిషేధిత దేశానికి పరోక్షంగా అమ్మకాలు చేసినట్లు అవుతుంది కాబట్టి మీరు ఈ సమస్యను కాంప్లియెన్స్ అధికారికి నివేదించాలి.**

ఆంక్షలు గల దేశంలో నివసించే అభ్యర్థి నుండి మీరు అప్లికేషన్ అందుకున్నారు. ఆ సమయంలో మీరు ఏమి చేయాలి?

**అటువంటి సందర్భాల కోసం నిర్దిష్ట నియమాలు ఉన్నందున మీరు హెచ్ఆర్, కాంప్లియెన్స్ అధికారి నుండి సలహా తీసుకోవాలి.**

# అవిశ్వాసం

**ప్రత్యేకించి అవిశ్వాస చట్టాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపారానికి వర్తించే అన్ని చట్టాలను గురించి పూర్తిగా అవగాహన చేసుకుని వాటిని ఉద్దేశాన్ని తెలుసుకుని సంపూర్ణంగా పాటించడానికి ఆప్టార్ కట్టుబడి ఉంది. అవిశ్వాస చట్టాలు దేశాన్ని బట్టి వేర్వేరుగా ఉండవచ్చు - ఏ వాణిజ్య కార్యకలాపాలు నిషేధించబడ్డాయి, చట్టాలు ఎలా అమలు చేయబడుతాయి అనే రెండింటి పరంగా.**

## అవిశ్వాస చట్టాలు అంటే ఏమిటి?

అత్యున్నత స్థాయిలో, సమర్థవంతమైన, వినూత్నమైన సంస్థలు అభివృద్ధి చెందే పోటీ మార్కెట్‌ను అభివృద్ధి చేయడమనే ఈ అవిశ్వాస చట్టాల లక్ష్యం. అవిశ్వాస చట్టాలు సాధారణంగా పోటీదారులు అధికారికంగా లేదా అనధికారికంగా కుమ్మక్కు అవడాన్ని, ఇతరుల పోటీ పడే సామర్థ్యాన్ని దెబ్బతీసే మార్కెట్ పద్ధతులను నిషేధిస్తాయి.

## ఆప్టార్‌కు వర్తించే వివిధ అవిశ్వాస చట్టాల ప్రకారం నిషేధించబడిన ఒప్పందాలకు కొన్ని ఉదాహరణలు ఏమిటి?

నిషేధించబడిన ఒప్పందాల యొక్క కొన్ని ఉదాహరణలు కింద ఇవ్వబడినవి, కానీ అవి వీటికే పరిమితం కాదు:

- **ధర ఖరారు చేయడం** (ఉదా., ఉత్పత్తి లేదా సేవ ధరను స్వేచ్ఛా మార్కెట్ శక్తుల ద్వారా సహజంగా నిర్ణయించడానికి అనుమతించకుండా, దానిని నిర్ణయించేందుకు పోటీదారుల మధ్య ఒప్పందం)
- **ఔట్‌పుట్ పరిమితి** (ఉదా., పోటీదారుల మధ్య ఔట్‌పుట్ పరిమితిని సమన్వయం చేయడానికి ఒక ఒప్పందం చట్టవిరుద్ధం ఎందుకంటే ఇది ధరలను నియంత్రించడానికి కొరతను కూడా సృష్టిస్తుంది)
- **మార్కెట్ కేటాయింపు** (ఉదా., మార్కెట్‌లోని భాగాల కేటాయింపుల కోసం పోటీదారుల మధ్య ఒప్పందం, నిర్దిష్ట వినియోగదారుల లేదా నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాల్లో పోటీ పడకూడదనే ఒప్పందం)
- **బిడ్ రిగ్గింగ్** (ఉదా., గెలవబోయే బిడ్డర్‌ను ముందే నిర్ణయించేలా కొంతమంది లేదా అందరు బిడ్డర్ల మధ్య ఒక ఒప్పందం, ఇది కుమ్మక్కు అయిన బిడ్డర్‌ల మధ్య పోటీని పరిమితం చేస్తుంది లేదా తొలగిస్తుంది)

## ఆప్టార్‌కు వర్తించే వివిధ అవిశ్వాస చట్టాల ప్రకారం నియంత్రిత ఒప్పందాలకు కొన్ని ఉదాహరణలు ఏమిటి?

- **సరఫరా ప్రత్యేకత:** ఏదైనా ప్రత్యేకత పరిధిని పరిమితం చేయడం (ఉదా., సమయం, భౌగోళిక ప్రాంతం, మార్కెట్ విభాగం మొదలైనవి) అలాగే ప్రత్యేకతను మంజూరు చేయడానికి లేదా అభ్యర్థించడానికి బలమైన ఆర్థిక సమర్థనను కలిగి ఉండటం అనేవి ముమైనవి.
- **పంపిణీ:** సిఫార్సు చేయబడిన రీసేల్ ధరలు (అంటే, మార్గదర్శకత్వం కోసం మాత్రమే), గరిష్ట రీసేల్ ధరలు (అంటే, అమ్మకాల వృద్ధిని సులభతరం చేయడానికి) కలిగి ఉండడం పర్వాలేదు, కానీ కనీస రీసేల్ ధరలు నిషేధించబడ్డాయి.

### ఇబ్బందులు ఏమిటి?

అవిశ్వాస ఉల్లంఘన పరిణామాలు తీవ్రంగా ఉంటాయి, వీటిలో పెద్ద జరిమానాలు, జైలు శిక్ష అవకాశం మాత్రమే కాకుండా, ఆప్తార్ వ్యాపారానికి భారీ ఖర్చులు, అవాంతరాలను కలిగించే సివిల్ వ్యాజ్యాలు, చట్టపరమైన చర్యలు అళాగే పెద్ద మొత్తంలో నష్టపరిహారాలు సైతం దీనిలో భాగంగా ఉంటాయి

### ఎలా స్పందించాలి??

అవిశ్వాస ఉల్లంఘన వలన కలిగే తీవ్రమైన పరిణామాల దృష్ట్యా, ఏ దేశంలోనైనా పోటీని లేదా వాణిజ్యాన్ని ప్రభావితం చేసే ఏవైనా కార్యకలాపాలను గురించి ఆప్టార్ కాంప్లియెన్స్ లేదా న్యాయ విభాగంతో చర్చించేలా మేం ప్రోత్సహిస్తున్నాం, తద్వారా అటువంటి కార్యకలాపాలు అంతర్జాతీయ, స్థానిక అవిశ్వాస చట్టాలకు అనుగుణంగా నిర్వహించవచ్చు.



# పన్ను మరియు రిపోర్టింగ్

**ఆప్టార్ తాను పనిచేసే ప్రతిచోటా అన్ని పన్ను చట్టాలను పాటించడానికి చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది, ఆ చట్టాల ప్రకారం అవసరమైన అన్ని సమాఖ్య, రాష్ట్ర, స్థానిక, అంతర్జాతీయ పన్నులను పూర్తిగా చెల్లిస్తుంది.**

## పబ్లిక్ కంపెనీ రిపోర్టింగ్

యునైటెడ్ స్టేట్స్‌లో పబ్లిక్ కంపెనీగా కలిగి ఉన్న హోదా ఫలితంగా, ఆప్టార్ యు.ఎస్. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్‌కు కాలానుగుణమైన, ఇతర నివేదికలను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నివేదికలు కంపెనీ ఆర్థిక, వ్యాపార స్థితికి సంబంధించి సంపూర్ణంగా, నిజాయితీగా, ఖచ్చితత్వంతో, సకాలంలో, అర్థమయ్యే సమాచారాన్ని మార్కెట్‌ప్లేస్ గురించి అందించేలా ఆప్టార్ ప్రజలకు వెల్లడించే బాధ్యత విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది.

### మేము చేసేవి

- ఖచ్చితమైన, సమగ్రమైన పుస్తకాలు, రికార్డుల నిర్వహణ
- మా పన్ను ఫారమ్‌లను సకాలంలో దాఖలు చేయడంs
- మా పన్ను బాధ్యతలను సకాలంలో చెల్లించడం

### మేము చేయనివి

- ఆప్టార్ తన పన్ను బాధ్యతలు తెలిసినా వాటి నుండి తప్పించుకునేందుకు అనుమతించడం

### మీరు చేయాల్సినవి

- మీరు అనుచిత ప్రవర్తనను (పన్ను ఎగవేత, అకౌంటింగ్/ఆడిటింగ్ దుష్ప్రవర్తనలు) గమనించినప్పుడు పన్నుల విభాగం లేదా కాంప్లియెన్స్ అధికారిని సంప్రదించాలి
- మీ ప్రమేయం గల లావాదేవీ లేదా ప్రాజెక్ట్ పన్నులకు సంబంధించి ప్రతికూల మరియు/లేదా ఊహించని పన్ను పరిణామాలను ఉండవచ్చని మీరు విశ్వసిస్తే పన్నుల విభాగాన్ని సంప్రదించాలి

### మీరు చేయకూడనివి

- • మోసపూరిత పన్ను పద్ధతులను ప్రోత్సహించడం
- పన్ను ఎగవేతకు దారితీసే పద్ధతుల గురించి తెలిసీ వాటిని అనుమతించడం

### ఇబ్బందులు ఏమిటి?

- అదనపు పన్ను వ్యయం, వడ్డీ, జరిమానాలు, పెనాల్టీల వంటి ఆర్థికపరమైన నష్టాలు
- ప్రతిష్టపరమైన ఇబ్బందులు



# ఇన్‌సైడర్ ట్రేడింగ్

**ఆప్టార్ ఒక యుఎస్ పబ్లిక్ కంపెనీ, దీని సాధారణ స్టాక్ న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో చురుగ్గా ట్రేడ్ అవుతుంది. సాధారణంగా, ఆప్టార్ గురించి “మెటీరియల్” మరియు “నాన్-పబ్లిక్” సమాచారం (సమిష్టిగా, “మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం”) గురించి అవగాహన ఉన్న ఆప్టార్ ఉద్యోగులు, డైరెక్టర్లు అటువంటి మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారాన్ని కలిగి ఉన్నప్పుడు ఆప్టార్ స్టాక్ లేదా ఇతర సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, అమ్మడం లేదా మరోవిధంగా ట్రేడ్ చేయడం నిషేధించబడింది.**

### ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటే ఏమిటి?

యుఎస్ ఫెడరల్ సెక్యూరిటీస్ చట్టాలు, నిబంధనలు, కేసు చట్టం ప్రకారం సాధారణంగా మెటీరియల్ నాన్‌పబ్లిక్ సమాచారాన్ని కలిగి ఉన్న యుఎస్ పబ్లిక్ కంపెనీ ఉద్యోగి లేదా డైరెక్టర్ ఎవరైనా ఆ కంపెనీ స్టాక్, ఇతర సెక్యూరిటీలను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చేయకుండా నిషేధిస్తాయి.

అటువంటి సాధారణ నిషేధం యుఎస్ పబ్లిక్ కంపెనీ ఉద్యోగులు, డైరెక్టర్లను కింది వాటి నుండి కూడా నిషేధించింది: (1) మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం గురించి “చిట్కాలు” ఇవ్వడం (అంటే, కుటుంబ సభ్యులు, ఇతర బంధువులు, స్నేహితులు సహా మరే ఇతర వ్యక్తికి అలాంటి మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బహిర్గతం చేయడం, తద్వారా వారు కంపెనీ స్టాక్ లేదా ఇతర సెక్యూరిటీల్లో ట్రేడ్ చేయవచ్చు); (2) కంపెనీకి వారు చేసే సేవ ద్వారా మరో సంస్థ మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారాన్ని తెలుసుకుని, ఆ సంస్థ సెక్యూరిటీలలో ట్రేడ్ చేయడం.

### మెటీరియల్ నాన్‌పబ్లిక్ సమాచారం అంటే ఏమిటి?

మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం అంటే, ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో ఉంచని లేదా బహిర్గతం చేయని ఏదైనా సానుకూల లేదా ప్రతికూల సమాచారం, మరియు మొత్తం సమాచార మిశ్రమంలో భాగంగా మదుపరుల కోసం అత్యంత ముఖ్యమైనది అయిన స్టాక్ లేదా ఇతర సెక్యూరిటీలను కొనుగోలు లేదా విక్రయం చేయాలా లేక వద్దా అని నిర్ణయించే సమాచారాన్ని కలిగి ఉంటుంది.

**మెటీరియల్ నాన్‌పబ్లిక్ సమాచారం కోసం కొన్ని ముఖ్యమైన ఉదాహరణలు, కాని అది వీటికి మాత్రమే పరిమితం కాదు:**

- ఆదాయ అంచనాలు
- గణనీయమైన రైట్-ఆఫ్‌లు లేదా నిల్వల్లో గణనీయమైన పెరుగుదల
- మేనేజ్‌మెంట్‌లో కీలక మార్పులు
- ప్రతిపాదనలు, ప్రణాళికలు, చర్చలు లేదా ఒప్పందాలు, ప్రాథమిక స్వభావం కలిగి ఉన్నప్పటికీ, విలీనాలు, టెండర్ ఆఫర్లు, జాయింట్ వెంచర్లు లేదా గణనీయమైన ఆస్తుల కొనుగోళ్లు లేదా అమ్మకాలు వంటి ముఖ్యమైన కార్పొరేట్ లావాదేవీలు దీనిలో భాగంగా ఉంటాయి.
- ముఖ్యమైన వ్యాజ్యం లేదా ప్రభుత్వ సంస్థ విచారణలు
- ప్రధాన సైబర్ భద్రతా సంఘటనలు

### ఇబ్బందులు ఏమిటి?

ఇన్‌సైడర్ ట్రేడింగ్ అనైతికమైనది, చట్టవిరుద్ధమైనది. ఉల్లంఘన ఫలితంగా లాభాలు లేదా నష్టాలను తప్పించుకున్న దానికంటే మూడు రెట్లు ఎక్కువ మొత్తంలో డిస్‌గార్జ్‌మెంట్, సివిల్ పెనాల్టీ వంటి సివిల్ సంబంధ పరిణామాలతో పాటు, యుఎస్‌లో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడిన వ్యక్తులు 5 మిలియన్ యుఎస్ డాలర్ల వరకు క్రిమినల్ జరిమానాలు, 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది. ఇతర దేశాల్లో కూడా ఇన్‌సైడర్ ట్రేడింగ్‌లో పాల్గొన్నట్లు తేలిన వ్యక్తులకు ఇలాంటి పరిణామాలు, జరిమానాలు ఉంటాయి.

### మీరు చేయాల్సినవి

మీరు సిడ్నీ వైట్, ఈక్విటీ ప్లాన్ అడ్మినిస్ట్రేటర్, లేదా ఐరీన్ హడ్సన్, ఇ.వి.పి., ప్రధాన న్యాయ అధికారి మరియు కార్పొరేట్ కార్యదర్శి, లేదా వారి గైర్హాజరీలో, మేరీ స్కాఫిదాస్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇన్వెస్టర్ రిలేషన్స్ అండ్ కమ్యూనికేషన్స్ లకు చెందిన కింది విభాగంగా మీరు భాగంగా ఉన్నప్పుడు ఆప్టార్ స్టాక్ సంబంధిత లావాదేవీలు నిర్వహించే ముందు ముందస్తు అనుమతులను కోరాలి.

- డైరెక్టర్స్ బోర్డు సభ్యులు
- ఆప్టార్‌గ్రూప్ “కార్యనిర్వాహక అధికారి” లేదా వారి సహాయకులు
- సెగ్మెంట్ల జిఎల్‌టిల్లో ఒక దానిలో సభ్యులు
- ఎక్సలెన్స్ లీడర్
- కార్పొరేట్ కార్యాలయాల్లో ఉద్యోగి

### మీరు చేయకూడనివి

- మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారాన్ని కలిగి ఉన్నప్పుడు ఆప్టార్ సెక్యూరిటీల్లో లావాదేవీలు చేయడం
- ఆప్టార్ సెక్యూరిటీల్లో లావాదేవీలు జరపడానికి వీలుగా, ఇతర వ్యక్తులకు మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం గురించి “చిట్కాలు” ఇవ్వడం
- ఆప్టార్ వద్ద మీ సేవల ద్వారా పొందిన ఇతర సంస్థకు సంబంధించిన మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం మీ వద్ద ఉన్నప్పుడు ఆ సంస్థ సెక్యూరిటీల్లో లావాదేవీలు చేయడం

## ఎలా స్పందించాలి?

ఆప్టార్ ఏకీకృత త్రైమాసిక ఆదాయాలను బహిరంగంగా వెల్లడించే ముందే మీకు ఆ సమాచారం తెలుసు, ఆప్టార్ పనితీరు ఆ త్రైమాసికంలో బాగాలేదని కూడా మీకు తెలుసు. తాజా త్రైమాసిక ఆదాయాలను బహిరంగంగా ప్రకటించిన తర్వాత విలువ తగ్గే అవకాశం గల ఆప్టార్ స్టాక్‌లో మీరు వ్యాపారం చేయాలనే కోరిక మీకు కలిగింది. అలాంటి సందర్భంలో మీరు ఏమి చేయాలి?

అటువంటి మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం ఆధారంగా మీరు ఆప్టార్ స్టాక్‌లో ట్రేడింగ్ చేయవద్దు. ఆప్టార్ ఆదాయాలు బహిరంగంగా ప్రకటించిన తర్వాత, మీకు వర్తించే ఏవైనా ప్రీక్లియరెన్స్ విధానాలకు లోబడి ఉంటే, మీరు ఆప్టార్ స్టాక్‌లో ట్రేడింగ్ చేయవచ్చు.

ఆప్టార్ ఒక స్వాధీన ప్రక్రియను అత్యంత గోప్యంగా పూర్తి చేయనుందని మీకు తెలిసింది. ఈ స్వాధీనం ఆప్టార్ చరిత్రలో అతిపెద్ద స్వాధీనాల్లో ఒకటి. ఈ స్వాధీనం ద్వారా ఆప్టార్ విలువ గణనీయంగా పెరుగుతుందని మీరు నమ్ముతున్నారు. విందులో ఒక మంచి మిత్రుడు ఆప్టార్ గురించి వాకబు చేస్తూ, వారు ఆప్టార్ స్టాక్‌ను కొనుగోలు చేయాలా అని అడిగినప్పుడు, మీరు వారికి స్వాధీన ప్రక్రియను గురించి చెప్పాలని కోరుకుంటున్నారు, ఎందుకంటే మీరు దాని గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారు, ఆప్టార్ ఎంత గొప్పదో గొప్పగా చెప్పుకోవాలనుకుంటున్నారు. అలాంటి సందర్భంలో మీరు ఏమి చేయాలి?

ఆప్టార్ తన చరిత్రలో అతిపెద్ద స్వాధీనాల్లో ఒకదాన్ని పూర్తి చేయనుందనేది మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం. అందువల్ల, ఆప్టార్ బహిరంగంగా ప్రకటించే వరకు మీరు మీ స్నేహితుడికి ఈ స్వాధీనం గురించి చెప్పకూడదు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆప్టార్ ఉద్యోగులు, డైరెక్టర్లు కంపెనీ స్టాక్‌లో వ్యాపారం చేయడానికి ఇతర వ్యక్తులకు మెటీరియల్ నాన్-పబ్లిక్ సమాచారం గురించి “చిట్కాలు” ఇవ్వడాన్ని కూడా నిషేధిస్తుందని గుర్తుంచుకోండి.

# ఒక సమస్యను గురించి ఎలా నివేదించాలి

**ఉద్యోగులను ప్రొఫెషనల్ అలర్ట్ సిస్టమ్ ద్వారా ఏవైనా చట్టవిరుద్ధమైన, అనైతిక ప్రవర్తనలను నివేదించేలా ఆప్టార్ ప్రోత్సహిస్తుంది.**

## ఎథిక్స్‌పాయింట్ అంటే ఏమిటి?

ఎథిక్స్‌పాయింట్ అనేది ఆప్టార్ ప్రొఫెషనల్ అలర్ట్ సిస్టమ్, ఇది తాత్కాలిక సిబ్బంది, శిక్షణార్థులు, కాంట్రాక్టర్లు, అలాగే థర్డ్ పార్టీలు సహా ఉద్యోగులు కార్యాలయంలో సంభావ్య లేదా ఆరోపిత తీవ్రమైన దుష్ప్రవర్తనను గురించి ఫిర్యాదు చేయడానికి అనుమతిస్తుంది.

## ఎథిక్స్‌పాయింట్‌ను ఎలా సంప్రదించాలి?

- **ఇంటర్నెట్**
  http://aptar.ethicspoint.com కి వెళ్లి మీ ఫిర్యాదు స్వభావానికి సంబంధించిన సమాచార గడులను పూరించండి.
- **ఫోన్**
  టోల్-ఫ్రీ హాట్‌లైన్ నంబర్‌కు డయల్ చేయండి (మీ సైట్‌లోని పోస్టర్‌లలో అలాగే పైన జాబితా చేయబడిన ఇంటర్నెట్ సైట్‌లో సూచించబడింది) లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి (ఈ పేజీ ఎగువన, మీ సైట్‌లోని పోస్టర్‌లలో కూడా ఉంది) మీ ప్రశ్న లేదా నివేదిక యొక్క స్వభావానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

## ఏ సమస్యలను నివేదించవచ్చు?

ఈ ఫిర్యాదులు నేరాలు లేదా చట్టాన్ని ఉల్లంఘించడం, సమాఖ్య, రాష్ట్ర, స్థానిక లేదా అంతర్జాతీయ చట్టం లేదా నియంత్రణ, ప్రవర్తనా నియమావళి విధి, విధానాల కింద బాధ్యతల ఉల్లంఘన లేదా ఏదైనా అనైతిక ప్రవర్తనకు సంబంధించినవి కావచ్చు.

## ఫిర్యాదులు గోప్యంగా ఉంచబడతాయా మరియు వాటిని అనామకంగా ఉంచవచ్చా?

ఫిర్యాదు చేసే వ్యక్తి గుర్తింపును అన్ని దశల్లో గోప్యంగా ఉంచుతాము, ఫిర్యాదు చేసిన వ్యక్తి కోరుకుంటే, చట్టప్రకారం అటువంటి వ్యక్తి గుర్తింపును బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంటే తప్ప నేరారోపణ చేయబడిన వ్యక్తి, ఫిర్యాదుదారుని పర్యవేక్షకుల వంటి థర్డ్ పార్టీలకు సైతం ఈ విషయం బహిర్గతం చేయబడదు. అయితే, అనామక ఫిర్యాదు విషయంలో కంపెనీ దాని గురించి విచారించడం మరింత కష్టం అవుతుందని గమనించాలి.

### మీరు చేయాల్సినవి

- ఉల్లంఘన తీవ్రమైనది, వాస్తవమైనది అని మీరు విశ్వసించినప్పుడు, మంచి విశ్వాసంతో ప్రొఫెషనల్ హెచ్చరిక వ్యవస్థను ఉపయోగించండి
- ఫిర్యాదుకు మద్దతుగా సాధ్యమైన సందర్భాల్లో పత్రాలు సహా సంబంధిత సమాచారాన్ని అందించాలి

### మీరు చేయకూడనివి

- చెడు ఉద్దేశ్యంతో లేదా సహోద్యోగికి ఉద్దేశపూర్వకంగా హాని కలిగించే పుకార్ల ఆధారంగా ఫిర్యాదు చేయడం
- ఎథిక్స్‌పాయింట్ ద్వారా ఒక విషయాన్ని గురించి ఫిర్యాదు చేసి ఎవరైనా సహోద్యోగిపై ప్రతీకారం తీర్చుకోవడం
- అత్యవసర నంబర్‌గా ఎథిక్స్ పాయింట్‌ను ఉపయోగించడం



## సమస్యను నివేదించడానికి నియమాలు:

- చిత్తశుద్ధితో కూడిన నివేదికను రూపొందించే వారిపై ఎలాంటి ప్రతీకారం తీర్చుకోవడాన్ని ఆప్టార్ సహించదు
- ఎథిక్స్‌పాయింట్ వాడకం స్వచ్ఛందం. ఫిర్యాదు ఇవ్వడంలో విఫలమైతే ఎటువంటి ఆంక్షలు/జరిమానాలు విధించబడవు.
- ఈ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేదా ఇతర చట్టవిరుద్ధమైన లేదా అనైతిక ప్రవర్తన గురించి చిత్తశుద్ధితో నివేదిక ఇచ్చిన ఏ ఉద్యోగికీ ఎలాంటి శిక్ష ఉండదు.
- ఉల్లంఘన గురించి తప్పుడు నివేదికను సమర్పించిన ఉద్యోగిపై సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాము.
- ఎవరైనా ఉల్లంఘన గురించి ఫిర్యాదు చేసి, వారు కూడా ఏదో విధంగా ఉల్లంఘనలో భాగంగా ఉంటే, ఉల్లంఘన గురించి ఫిర్యాదు చేయబడిందనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుంటాం.

## అన్ని విషయాలను గురించి విచారణ చేస్తారా మరియు దాని పరిణామాలు ఏమిటి?

ధృవీకరణ రసీదు గల సమాధానాలు ఆ ఫిర్యాదు చేసిన వ్యక్తులకు 7 పని దినాల్లోపు పంపబడతాయి. కాంప్లియెన్స్ అధికారి లేదా ఆడిట్ కమిటీ[1] ఉల్లంఘనల గురించిన అన్ని ఫిర్యాదులను విచారిస్తుంది, దానిని అవసరమైన వనరులకు కేటాయిస్తుంది. ఉద్యోగులు స్వయంగా దర్యాప్తు చేయకూడదు కానీ కాంప్లియెన్స్ అధికారి లేదా ఆడిట్ కమిటీ ఎంపిక చేసిన తగిన వ్యక్తులకు అలాంటి దర్యాప్తును అప్పగించాలి. అటువంటి వ్యక్తులు పరిమిత సంఖ్యలో ఉంటారు, గోప్యతను పాటించే బాధ్యతకు కట్టుబడి ఉంటారు. అదనంగా, డేటా ప్రాసెసింగ్, నివేదికల యాక్సెస్ వర్తించే చట్టం, నియంత్రణకు అనుగుణంగా పరిమితం చేయబడుతుంది అలాగే రక్షించబడుతుంది.

ఫిర్యాదు చేసిన వ్యక్తిని, సంభావ్య సాక్షులను రక్షించడానికి, వ్రాతపూర్వక దర్యాప్తు నివేదికను ఫిర్యాదు చేసిన వ్యక్తికి, నేరారోపణ చేయబడిన వ్యక్తికి, సాక్షులకు లేదా ఇంటర్వ్యూ చేయబడిన ఉద్యోగులకు తెలియపరచడం జరగదు. ఎథిక్స్‌పాయింట్ ద్వారా ఫిర్యాదు చేసిన వ్యక్తికి ఫిర్యాదు స్థితి గురించి ఎప్పటికప్పుడు సమాచారం పంపబడుతుంది, గోప్యతా కారణాల వల్ల లేదా స్థానిక చట్టాలకి అనుగుణంగా ఫిర్యాదు చేసిన వ్యక్తికి, నేరారోపణ చేయబడిన వ్యక్తికి  వివరణాత్మక తీర్మానాలను మౌఖికంగా మాత్రమే తెలియజేస్తాము.

దిద్దుబాటు చర్య అవసరమని దర్యాప్తు ఫలితం సూచిస్తే, సముచితమైనప్పుడు, చట్టపరమైన చర్యలు మరియు క్రమశిక్షణా విధానాలతో సహా, ఏ చర్యలు తీసుకోవాలో ఆప్టార్ లేదా ఆడిట్ కమిటీ నిర్ణయిస్తుంది, ఇది సమస్యను పరిష్కరించడానికి మరియు అది పునరావృతమయ్యే అవకాశాన్ని నివారించడానికి వర్తించే చట్టం మరియు నియంత్రణకు అనుగుణంగా ఆంక్షలు/జరిమానా నుండి విధుల నుండి తొలగించడం వరకు ఏవైనా చర్యలకు దారితీయవచ్చు.

## వ్యక్తిగత డేటాను ఎలా హ్యాండిల్ చేస్తారు?

ఎథిక్స్‌పాయింట్‌కు సంబంధించి సేకరించబడిన వారి వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేయడానికి, డేటా సరికానిది, అసంపూర్ణమైనది, అస్పష్టమైనది లేదా పాతది అని తేలితే దానిని సరిదిద్దడానికి లేదా తొలగించడానికి ఉద్యోగులు అర్హులు. అటువంటి డేటాను కలిగి ఉండటంపై చట్టబద్ధమైన కారణాలతో అభ్యంతరం చెప్పే హక్కు కూడా ఉద్యోగులకు ఉంది.

అటువంటి వ్యక్తిగత డేటా యాక్సెస్ వల్ల ఆరోపణలను సమర్థవంతంగా పరిశోధించే లేదా అవసరమైన సాక్ష్యాలను సేకరించే ఆప్టార్ సామర్థ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంటే, వాటి విధ్వంసం లేదా మార్పుటను నిరోధించడం ద్వారా సాక్ష్యాన్ని రక్షించే ముప్పు ఉన్నంత వరకు నేరారోపణ చేయబడిన వ్యక్తికి నోటీసు అందించడం ఆలస్యం కావచ్చు.

ఒక సమస్య గురించి ఫిర్యాదు చేయడానికి ముందు వివరణాత్మక డేటా గోప్యతా నియమాలు ఎథిక్స్‌పాయింట్ ఇంటర్నెట్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

[1] కంపెనీ అకౌంటింగ్ లేదా ఆర్థిక నివేదికలపై అంతర్గత నియంత్రణకు సంబంధించిన సమస్యలను (అనామకంగా లేదా లేకుండా) "CONFIDENTIAL(గోప్యమైనది)" అని వ్రాయబడి ఉన్న కవరుతో ఆప్టార్ గ్రూప్ ఆడిట్ కమిటీ ఛైర్‌పర్సన్, బి.క్రెయిగ్ ఓవెన్స్, ఆప్టార్‌గ్రూప్, ఐఎన్‌సి. 265 ఎక్స్చేంజ్ డ్రైవ్, సూట్ 301 క్రిస్టల్ లేక్, ఇల్లినాయిస్ 60014 యుఎస్ఎ చిరునామాకు పోస్ట్ పంపించడం లేదా bcraigowens@gmail.com. కు మెయిల్ వ్రాయడం ద్వారా కంపెనీ ఆడిట్ కమిటీకి పంపవచ్చు. ఇంకా, ఆప్టార్ లేదా ప్రపంచవ్యాప్తంగా దాని అనుబంధ సంస్థలలో జరిగే అన్ని సంభావ్య మోసం గురించిన ఆరోపణలు లేదా వాస్తవ మోసం సంబంధిత సంఘటనలను అధ్యక్షులు మరియు ముఖ్య కార్యనిర్వహణ అధికారి స్టీఫన్ టాండా లేదా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వెనెస్సా కనుకు కూడా తెలియపరచవచ్చు. ఆరోపించిన మోసాన్ని వారి దృష్టికి తీసుకురావడానికి ముందు ధృవీకరించడం లేదా నిరూపించడం అవసరం లేదు. ఆరోపించిన, అనుమానించిన లేదా వాస్తవ మోసాలన్నింటినీ అది ఎంత పెద్దది లేదా చిన్నది అనే దానితో సంబంధం లేకుండా వెంటనే తెలియజేయాలి.

# సవరణ, దిద్దుబాటు మరియు రద్దు

ఈ ప్రవర్తనా నియమావళిని కంపెనీ డైరెక్టర్ల బోర్డు లేదా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆడిట్ కమిటీ మాత్రమే సవరించవచ్చు, లేదా రద్దు చేయవచ్చు. ఎగ్జిక్యూటివ్ అధికారులు లేదా డైరెక్టర్లకు అనుకూలంగా ప్రవర్తనా నియమావళిలో ఏదైనా మార్పు లేదా మినహాయింపును సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్‌లో ఫారమ్ 8-కె ని దాఖలు చేయడం ద్వారా లేదా కంపెనీ వెబ్‌సైట్‌లో ఒక ప్రకటనను ప్రచురించడం ద్వారా కంపెనీ స్టాక్‌హోల్డర్లకు వెంటనే వెల్లడించాలి.





# కాంప్లియెన్స్ సర్టిఫికెట్

**బాక్స్ ఎంపిక చేసి, ఈ పత్రంపై సంతకం చేయడం ద్వారా, మీరు కింది వాటిని ధృవీకరిస్తున్నారు:**

☐ “నేను ఆప్టార్ ప్రవర్తనా నియమావళిని అందుకున్నాను అలాగే దానిని చదివాను, ప్రవర్తనా నియమావళిలో పేర్కొన్న అన్ని వర్తించే చట్టాలు, నిబంధనలు, నియమాలు, విధానాలను పాటించడానికి నేను అంగీకరిస్తున్నానని ఇందుమూలంగా ధృవీకరిస్తున్నాను.”

## ప్రయోజన సంఘర్షణ ప్రకటన

ఏదైనా ప్రయోజన సంఘర్షణ (మీ జీవిత భాగస్వామి, పోటీదారు, సరఫరాదారు లేదా వినియోగదారు కోసం పనిచేసే కుటుంబ సభ్యుడు లేదా సన్నిహిత మిత్రులు) ఉంటే దయచేసి క్రింద ప్రకటించండి.

________________________________________

________________________________________

________________________________________

ప్రింట్ పేరు: ______________________________

సంతకం: ______________________________

తేదీ: ______________________________

లొకేషన్: ______________________________

సెగ్మెంట్: ______________________________

ప్రతి సంవత్సరం ప్రవర్తనా నియమావళిపై ఎలక్ట్రానిక్‌గా సంతకం చేయమని మిమ్మల్ని అడుగుతారు, అయితే, మీరు ఇటీవల నియమితులైతే లేదా మీరు ఆన్‌లైన్‌లో సంతకం చేయలేకపోతే, దయచేసి చేతితో సంతకం చేసిన ఈ సర్టిఫికేట్‌ను పూర్తి చేసి, కంప్లయన్స్ ఆఫీసర్‌కు తిరిగి పంపండి.